www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

Published from: Hyderabad, Rangareddy, Karimnagar Circulated to: Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి 01 | సంచిక: 205 | బుధవారం | 22 జులై, 2026

ప్రజానావ పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 9014966169





## వరుణ దేవా కరుణించు..

రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగి సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో రాష్ట్రం సస్యశ్యామలంగా వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు మంగళవారం రాష్ట్రంలోని పలు ఆలయాల్లో వరుణయాగాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఉదయం వేదపండితుల మంత్రోచ్ఛారణలు, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాల నడుమ మండపారాధన, కలశస్థాపన, ఋష్యశృంగ విగ్రహస్థాపన, జపాలు, పారాయణాలు, అగ్నిప్రతిష్ఠతో పాటు పూర్వాంగ క్రతువులను వైదికంగా నిర్వహించారు. తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన చిలుకూరు బాలాజీ దేవాలయం సమీపంలోని గండిపేట చెరువులో ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ ఆధ్వర్యంలో వరుణ జపం నిర్వహించారు. దాదాపు ఏడేళ్ల తర్వాత చేపట్టిన ఈ కార్యక్రమంలో మూడు గంటలపాటు చెరువులో నిలబడి పూర్ణకుంభాభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. అలాగే కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలోనూ అర్చకులు భక్తిశ్రద్ధల మధ్య వరుణ జపం, వరుణయాగాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి విశేష అభిషేకం, అర్చనలు నిర్వహించి, అనంతరం వరుణసూక్త పారాయణం, జపం, హోమం నిర్వహించారు.



# మోదీ, షా, ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

### విద్యార్థులపై లాఠీఛార్జి చేసిన ఘటనపై పార్లమెంటు ఉభయసభల్లో కేంద్రం స్పందించాలి

- ఈ విషయంలో ప్రభుత్వం నుంచి సానుల స్పందన వచ్చేవరకూ ఆందోళన ఆపం
- ప్రధాని మోదీ నివాసం ఎదుట కాంగ్రెస్, మిత్రపక్ష ఎంపీల ఆందోళన.. స్వల్ప ఉద్రిక్తత
- రాహుల్, ప్రియాంక సహా నేతలందరినీ బలవంతంగా అరెస్టు చేసిన పోలీసులు
- స్వల్పంగా గాయపడ్డ రాహుల్ గాంధీ
- మందిర్ మార్గ్ స్టేషన్‌లో ఎంపీలను కలిసిన సోనియా గాంధీ

6

- డిమాండ్లపై రాహుల్ మాట మార్చారు
- తొలుత నీట్ అంశంపై లోక్‌సభలో చర్చించాలని కోరారు
- పార్లమెంట్‌లో చర్చిస్తామని హామీ ఇచ్చాం
- మళ్లీ మాట మార్చి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతున్నారు
- ప్రతిపక్ష నేత హోదాలో ఇలా మాట మార్చడం సరికాదు
- యాగీ చేయడమే ఆయన ఉద్దేశం
- మా ప్రభుత్వం యువతకు అన్యాయం చేయదు
- కేంద్ర మంత్రి జితేంద్రసింగ్



**న్యూఢిల్లీ:** నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జికి వ్యతిరేకంగా కాంగ్రెస్, మిత్రపక్షాల ఎంపీలు మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లు రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. విద్యార్థులపై లాఠీఛార్జి ఘటనపై పార్లమెంటు ఉభయ సభల్లో కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వచ్చే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ వాద్రా, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు తరువాయి 2లో..

### విద్యార్థులపై దాడికి ప్రధాని క్షమాపణ చెప్పాలి

- ఢిల్లీ పోలీసుల చర్యపై మోదీ మౌనం వీడాలి
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్
- పార్లమెంట్‌లో అత్యవసర చర్చ కోరిన ప్రతిపక్షం

2



# కాళేశ్వరంపై ఇన్ని అబద్ధాలా?

- నీళ్ల కిందికి పోతున్నా పట్టింపు లేదా?
- దేవాదుల విషయంలోనూ అదే ద్రోహం
- రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

**ప్రజానావ, హైదరాబాద్:** కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, రైతులను మోసం చేస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించిన ఆయన, దేవాదుల ప్రాజెక్టు విషయంలో మాత్రం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు, రాష్ట్రంలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉందన్నారు. అయితే ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకుండా రాజకీయాలకే పరిమితమవుతోందని విమర్శించారు. ప్రజలకు హామీలు, ఒట్లు గురించి మాట్లాడే ప్రభుత్వం, నీటి నిర్వహణపై అదే స్థాయి చిత్తశుద్ధి చూపడం లేదని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ మొదటి నుంచి రైతు వ్యతిరేక వైఖరే అవలంబించిందని హరీశ్‌రావు ఆరోపించారు. 2011లో మూడేళ్ల పాటు దేవాదుల ప్రాజెక్టును మూలనపెట్టిందీ కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. ఇప్పుడు ఎల్‌నీనో పేరుతో నీటి ఎత్తిపోతలను నిర్లక్ష్యం చేస్తోందని, దీనిని బీఆర్‌ఎస్ సహించబోదని స్పష్టం చేశారు. జూన్ 1 నుంచి ఇప్పటి వరకు సమ్మక్క బ్యారేజీ నుంచి సుమారు 105 టీఎంసీల నీరు దిగువకు వదిలేశారని, కానీ ప్రభుత్వం కేవలం 1.9 టీఎంసీల నీటినే ఎత్తిపోసిందని ఆరోపించారు. నాలుగు రోజులకు ఒక టీఎంసీ చొప్పున నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నప్పటికీ కనీసం రెండు టీఎంసీలు కూడా ఎత్తకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. దేవాదుల ప్రాజెక్టులో ప్రస్తుతం నదిలో 78 మీటర్ల తరువాయి 2లో..

# తాగు, సాగునీటికే ప్రాధాన్యం

### నేటి అర్ధరాత్రి నుంచే దేవాదులలో 9 పంపింగ్ యూనిట్లు పూర్తిసామర్థ్యంతో పనిచేస్తాయి

- గోదావరి జలాలను ఎత్తిపోసి 22 రిజర్వాయర్లను నింపడమే లక్ష్యం
- కాళేశ్వరం నిర్ణయాలపై హరీశ్‌రావే సమాధానం చెప్పాలి
- నీటి పారుదల శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ప్రజానావ, హైదరాబాద్:** దేవాదుల ఎత్తిపోతల పథకం కింద బుధవారం రాత్రి నుంచే తొమ్మిది పంపింగ్ యూనిట్లను 24 గంటలపాటు పూర్తి సామర్థ్యంతో నిర్వహించనున్నట్లు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నుంచి సాధ్యమైనంత ఎక్కువ నీటిని ఎత్తిపోసి దేవాదుల పరిధిలోని తొమ్మిది జిల్లాలకు చెందిన 22 రిజర్వాయర్లను నింపడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన మంత్రి మాట్లాడుతూ, ఇటీవల దేవాదుల ప్రాజెక్టుపై మంత్రుల బృందం నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వం వేగంగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంపింగ్ యూనిట్లను గరిష్ఠ సామర్థ్యంతో నడపాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రజలకు తాగు



నీరు, రైతులకు సాగునీటి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాజకీయ విమర్శలపై స్పందించేందుకు ప్రభుత్వం సమయాన్ని వృథా చేసుకోదని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, తరువాయి 2లో..



### వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం

- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు
- ఉత్సవానికి హాజరైన సీఎం సతీమణి

2

### ఉద్యమకారులకు వెంటనే న్యాయం చేయండి

- కేకే కమిటీకి నివేదిక అందించిన టీఆర్‌ఎస్ చీఫ్ కవిత

2

# విరాళంలో తిరకాసు!

### రాజన్న నిత్యాన్నదాన సత్రానికి ఇటీవల రూ.7లక్షల విరాళమిచ్చిన వృద్ధ దంపతులు

- ఇచ్చిన విరాళం తిరిగివ్వాలని ఆలయ సిబ్బందికి కూతుళ్ల మొర
- మతిస్థిమితం సరిగ్గా లేకనే అలా చేశారని వెల్లడి
- వైద్య ఖర్చులకు కూడా డబ్బులు లేవని వేడుకోలు
- ఆలయ నిబంధనల ప్రకారం తిరిగి ఇవ్వలేమన్న అధికారులు



**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానానికి విరాళంగా అందజేసిన నగదును తిరిగి ఇవ్వాలంటూ ఓ వృద్ధుడి కుటుంబసభ్యులు ఆలయ అధికారులను ఆశ్రయించిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వృద్ధుడి వైద్య చికిత్స కోసం ఆ నగదు అవసరమని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేయగా, ఆలయ నిబంధనల ప్రకారం స్వామివారికి సమర్పించిన విరాళాన్ని తిరిగి ఇవ్వడం సాధ్యం కాదని అధికారులు స్పష్టం చేశారు. వేములవాడ పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన పసుల లక్ష్మీ నారాయణ–జానాబాయి దంపతులకు ఏడుగురు కుమార్తెలున్నారు. సోమవారం భీమేశ్వరస్వామిని తరువాయి 2లో..

# వర్షాభావంపై అప్రమత్తం

- ఎల్‌నీనో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం




ప్రజానావ, హనుమకొండ: రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార–పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వర్షాభావ ప్రభావాన్ని తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ కంటింజెన్సీ ప్రణాళికలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఎల్‌నీనో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళికల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనను ప్రత్యేక అధికారిగా నియమించామని చెప్పారు. వ్యవసాయం, తాగునీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితులు, వర్షాభావ ప్రభావంపై ప్రత్యేక అధికారులు సమగ్ర నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేస్తారని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని కూడా కోరనున్నట్లు వెల్లడించారు. రైతులు వరి, పత్తి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేలా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. కోతుల బెడద నివారణపై కూడా రైతులకు అవసరమైన సూచనలు అందించాలని ఆదేశించారు.

### తాగునీటి సరఫరాకు ప్రాధాన్యం

దేవాదుల ప్రాజెక్టు మోటార్లు ప్రతిరోజూ పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఏదైనా సాంకేతిక లోపం తలెత్తితే 24 గంటల్లో మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. దేవాదుల ద్వారా తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు. దేవాదుల, సాగునీటి పారుదల శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ఈ ప్రక్రియను ములుగు జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులను తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు సన్నద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా లెమన్ గ్రాస్ వంటి అధిక ఆదాయం అందించే ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని పేర్కొన్నారు. అలాగే పశుసంవర్ధక రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రాంచంద్రు నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, దొంతి మాధవరెడ్డి, కడియం శ్రీహరి, కె.ఆర్. నాగరాజు, డా. మురళి నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మునాల ప్రకాశ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వడ్ల కుంభకోణం అవాస్తవం

- కావాలనే సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం
- ఒకవేళ కుంభకోణం జరిగితే గత ప్రభుత్వంలోనే జరిగి ఉండొచ్చు
- హరీశ్‌రావువి పచ్చి అబద్ధాలు: మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



ప్రజానావ, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వంలో సన్న వడ్ల కుంభకోణం జరిగిందన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ అంశంపై మీడియా, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఒకవేళ సన్న వడ్ల కుంభకోణం జరిగి ఉంటే అది గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగి ఉండొచ్చని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అంశంలో పారదర్శకంగా వ్యవహరిస్తోందని చెప్పారు. టెండర్ల విషయంలో ధరలను సవరించి పిలిచినప్పటికీ తొలుత ఎవరూ ముందుకు రాకపోవడంతో నిబంధనల ప్రకారం మళ్లీ టెండర్లను ఆహ్వానించినట్లు వివరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, ఆయన పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. నీటిపారుదల వ్యవహారాల్లో అంత నిపుణుడైతే, గతంలో ఆయనను ఆ శాఖ మంత్రి పదవి నుంచి మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఎందుకు తప్పించారో చెప్పాలని ప్రశ్నించారు. ముందుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేవనెత్తిన ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం చెప్పాలని సూచించారు. దేవాదుల ప్రాజెక్టులో ప్రస్తుతం ఏడు పంపులు పనిచేస్తున్నాయని, మరో రెండు పంపులు త్వరలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే రూ.1,400 కోట్ల అంశంపై హరీశ్‌రావు ప్రజలకు వివరణ ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

## దేశ యువత కోసం రాహుల్ పోరాటం

### ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి పోస్ట్

హైదరాబాద్ : యువత భవిష్యత్ కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జికి బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రధాని నివాసం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ఆందోళనకు మద్దతు తెలుపుతూ సీఎం రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ మద్దతుగా నిలిచారని చెప్పారు. యంగ్ ఇండియాకు కాంగ్రెస్ అండగా ఉంటుందని సీఎం పేర్కొన్నారు.



## నెల రోజుల్లోనే భక్తులకు అందుబాటులోకి బంగారు ఎల్లమ్మ ఆలయం

ప్రజానావ, ఖైరతాబాద్: ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఫిలింనగర్ జ్ఞానీ జేల్ సింగ్ నగర్‌లో నిర్మాణంలో ఉన్న బంగారు ఎల్లమ్మ ఆలయం పనులను ఆలయ ప్రధాన దాత, మాజీ ఎమ్మెల్యే శ్రీ చింతల రామచంద్రారెడ్డి పరిశీలించారు. ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, రానున్న నెల రోజుల్లోనే భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కమిటీ సభ్యులు, కాంట్రాక్టర్లు, నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ ధార్మిక, సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, ప్రజల విశ్వాసాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ వాసులు, ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.




# వైభవంగా బల్కంపేటఎల్లమ్మ కల్యాణోత్సవం

- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు
- ఉత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి సతీమణి

ప్రజానావ, హైదరాబాద్ : బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కళ్యాణోత్సవానికి సిఎం రేవంత్ సతీమణి తురుతో కలిసి హాజరయ్యారు. అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. మాజీమంత్రి తలసాని డా హాజరయ్యారు. వీరి రాకతో పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కల్యాణం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అమ్మవారి కల్యాణం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకు నేందుకు లక్షల మంది భక్తులు తరలివచ్చారన్నారు. ప్రత్యేక సవృక్షలు చేసి, ఇచ్చిన ఆదేశాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయడంతో ఘనంగా కల్యాణం జరిగిందని తెలిపారు. వికలాంగులు, జోగినిలకు ప్రత్యేక్య లైన్స్ ఏర్పాటు చేయడంతో తోపులాట, తొక్కిసలాట జరగలేదన్నారు. జోగినిలకు ప్రాముఖ్యం ఇవ్వడంతో పాటు వారు తెచ్చిన పట్టువస్త్రాలను అమ్మవారికి చేరవేశామని.. వారిని గ్యాలరీలో తమతో సమానంగా ర్చునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాల కోసం వరుణయాగం జరుగుతోందన్నారు. నిజాం కాలం నుంచి అమ్మవారికి ప్రాముఖ్యం ఉందన్నారు. అమ్మ వారిని దర్శించుకొంటే కోరికలు నేరవేరుతాయని నమ్మకమని చెప్పారు. బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం బ్జడెట్ టాయించిందని అన్నారు. ఖర్చుల కోసం దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయాలకు బడ్జెట్ టాయించామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మహిమగల బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం.. లోకకల్యాణం కోసం ఘనంగా జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో ఎన్నో విపత్తులు ఎదుర్కొన్నామని.. ఎన్‌లినోను డా ఎదుర్కుంటామన్నారు. అమ్మవారి కృపాకటాక్షంతో వర్షాలు కురుస్తాయని చెప్పారు. సంవృద్ధిగా వర్షాలు పడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆషాఢమాస బోనాలు ఘనంగా జరిగేలా దేవాదాయ శాఖ తరఫున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్ని ఏర్పాట్లు చేసినా చిన్న చిన్న ఇబ్బందులు జరుగుతుంటాయని.. వాటిని అధిగమించి అమ్మవారిని భక్తులు దర్శనం చేసుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదం రాష్ట్ర పూద ఉండాలని, సుఖశాంతులతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

# ఉద్యమకారులకు న్యాయం చేయండి

- కెకె కమిటీకి నివేదిక అందించిన కవిత



ప్రజానావ, హైదరాబాద్ : ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలంటూ కవిత రూపొందించిన నివేదికను ఆ కమిటీకి మంగళవారం ఆమె అందజేశారు. అనంతరం ట్యాంక్ బండ సవూపంలోని అమరజ్యోతి వద్ద ఆమె మాట్లాడుతూ.. స్వతంత్ర సైనిక సమ్మాన్, హైదరాబాద్ లిబరేషన్ మూమెంట్ రూల్ పొజిషన్‌ను స్టడీ చేయాలని ఈ సందర్భంగా ఆ కమిటీకి సూచించారు. వాటిలో ఉన్న విధంగా ఉద్యమకారులకు ప్రయోజనం కలిగించాలని స్పష్టం చేశారు. కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే భావన ఉంది.. అది తప్పని నిరూపించాలని ఆ కమిటీ చైర్మన్‌తో ఆమె పేర్కొన్నారు. ఉద్యమకారుల కోసం బీఆర్ఎస్లో అంతర్గతంగా పోరాటం చేసి బలైన వ్యక్తిని తానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన సూచనలు, సలహాల ద్వారా ఉద్యమకారులకు కొంత మేలు జరిగితే తన జన్మ ధన్యమైనట్లేనని టీఆర్ఎస్ చీఫ్ కవిత తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి చైర్మన్‌గా కె. శవరావును నియమించింది.

# ఎల్‌నినో సవాళ్లపై పక్కా ప్రణాళికలు

### డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

ప్రజానావ, హైదరాబాద్ : ఎల్ నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు తెలంగాణ సర్కార్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎల్ నినోపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాలపై ఈ ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రతి గ్రామంలో ఎల్ నినోపై అవగాహన కల్పించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులకు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థులపై దాడికి ప్రధాని క్షమాపణ చెప్పాలి

- ఢిల్లీ పోలీసుల చర్యపై మోదీ మౌనం వీడాలి
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్
- పార్లమెంట్‌లో అత్యవసర చర్చ కోరిన ప్రతిపక్షం



న్యూఢిల్లీ: ఢిల్లీలో సీజేపీ (ఎస్ఎఫ్ఐ–ఏఐఎస్ఎఫ్–ఏఐఎస్ఏ తదితర విద్యార్థి సంఘాల సంయుక్త వేదిక) చేపట్టిన మార్చ్ సందర్భంగా విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడాన్ని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే మౌనం వీడి స్పందించాలని, విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి విద్యార్థులపై జరిగిన పోలీస్ చర్యపై సభలో అత్యవసర చర్చ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, విద్యార్థులపై జరిగిన ఘటనపై ఇప్పటి వరకు ప్రధాని మోదీ స్పందించకపోవడం విచారకరమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థుల గొంతును అణచివేసే విధంగా వ్యవహరించడం సమర్థనీయం కాదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసుల లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగంలో గాయపడిన విద్యార్థులు చికిత్స పొందుతున్న రావ్ మనోహర్ లోహియా ఆసుపత్రికి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా వెళ్లి వారిని పరామర్శించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. విద్యార్థుల భవిష్యత్తు, పరీక్షల వ్యవస్థలో నెలకొన్న సమస్యలు, నిరసనల సందర్భంగా జరిగిన పోలీసు చర్యపై కేంద్ర ప్రభుత్వం దేశానికి సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే ప్రయత్నాలను కాంగ్రెస్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. కాగా, సోమవారం నిర్వహించిన సీజేపీ మార్చ్‌లో వేలాది మంది విద్యార్థులు పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు లాఠీచార్జి చేసి, టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనలో 100 మందికి పైగా పోలీసులు, 60 మందికి పైగా నిరసనకారులు గాయపడినట్లు అధికారులు వెల్లడించారు.

## రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు శాశ్వత భవనాల దిశగా అడుగు

- ఫరూక్‌నగర్, షాద్‌నగర్ కార్యాలయాలకు 35 గుంటల స్థలం కేటాయింపు
- స్థలాన్ని స్వాధీనం చేసుకున్న సబ్‌రిజిస్ట్రార్ అధికారులు..
- ఏడాదిలో భవనాలు పూర్తి అవుతాయనే ఆశాభావం



ప్రజానావ, షాద్‌నగర్: ఫరూక్‌నగర్, షాద్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెండు రిజిస్ట్రేషన్ కార్యాలయాల కోసం షాద్‌నగర్ పాత జాతీయ రహదారి సమీపంలోని పాత కోర్టు స్థలంలో సర్వే నంబర్ 178లో 35 గుంటల భూమిని కేటాయించింది. శాశ్వత భవనాలు లేక ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మంగళవారం ఫరూక్‌నగర్ తహసీల్దార్ సమక్షంలో కేటాయించిన స్థలానికి హద్దులు నిర్ణయించి, ఫరూక్‌నగర్ ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ వికాస్ రెడ్డి, షాద్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ శేషగిరికి అధికారికంగా స్వాధీనం చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన భూమి అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం త్వరితగతిన నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు ప్రారంభిస్తే ఏడాది వ్యవధిలో శాశ్వత భవనాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. శాశ్వత భవనాలు నిర్మితమైతే రిజిస్ట్రేషన్ సేవలు మరింత సౌకర్యవంతంగా, ప్రజలకు అందుబాటులో ఉండనున్నాయి.

## తాగు, సాగునీటికే ప్రాధాన్యం

(మొదటిపేజీ తరువాయి)

మాజీ మంత్రి హరీశ్‌రావుపై మంత్రి తీవ్ర విమర్శలు గుప్పించారు. దేవాదుల ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేయడం మానేసి, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తీసుకున్న నిర్ణయాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో మొదట ప్రతిపాదించిన షీట్ పైల్ ఫౌండేషన్‌ను ఎందుకు మార్చి సెకెంట్ పైల్ ఫౌండేషన్‌ను అమలు చేశారో హరీశ్‌రావు వివరణ ఇవ్వాలని ప్రశ్నించారు. ఆ నిర్ణయం వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం సమస్యలను ఎదుర్కొంటోందని ఆరోపించారు.

### కవిత ఆరోపణలపై స్పష్టతనివ్వాలి

అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టర్లు బీఆర్ఎస్‌కు రూ.1,400 కోట్లు చెల్లించారంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలపై కూడా హరీశ్‌రావు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని మంత్రి డిమాండ్ చేశారు. రైతులను తప్పుదోవ పట్టించే ఆరోపణలకు బదులుగా ఆ అంశాలపై సమాధానం చెప్పాలని సూచించారు. దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులను వేగవంతం చేసి 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత సుమారు 5.6 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తాగునీటి భద్రత కూడా గణనీయంగా మెరుగుపడనుందని ...

## మోదీ, షా, ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

అఖిలేశ్ యాదవ్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కాంగ్రెస్, మిత్రపక్షాల ఎంపీలు ఈ నిరసనలో పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. ధర్నా సందర్భంగా రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వానికి రెండు ప్రధాన డిమాండ్లు వినిపించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తప్పించాలని, విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జి ఘటనపై పార్లమెంటు ఉభయసభల్లో ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు తాము ఆందోళన విరమించబోమని తెలిపారు. నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు, ఆర్పీఎఫ్, ఆర్ఏఎఫ్ బలగాలు భారీగా మోహరించి ప్రధాని నివాసం వద్ద ఆందోళన చేస్తున్న నేతలను అదుపులోకి తీసుకున్నాయి. రాహు ల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, మల్లికార్జున ఖర్గే తదితరులను వేర్వేరు వాహనాల్లో తరలించారు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో రాహుల్ గాంధీకి స్వల్ప గాయాలైనట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. అదుపులోకి తీసుకున్న నేతలను మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌తో పాటు ఇతర ప్రాంతాలకు తరలించారు. మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న కాంగ్రెస్ ఎంపీలను పరామర్శించే దుకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అక్కడికి చేరుకున్నారు. తొలుత పోలీసులు ఆమెను లోపలికి అనుమతించ కపోయి నా, అనంతరం అనుమతి ఇవ్వడంతో ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు ఇతర ఎంపీలను కలిశారు. రాహుల్ గాంధీని మోడల్ టౌన్‌లోని ఛత్రసాల్ స్టేడియానికి తరలించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

### ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం

ఇదిలా ఉండగా, కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ కాంగ్రెస్ వైఖరిపై విమర్శలు గుప్పించారు. తొలుత నీట్ అంశంపై లోక్‌సభలో చర్చించాలని రాహుల్ గాంధీ కోరారని, ప్రభుత్వం చర్చకు అంగీకరించిన తర్వాత ఇప్పుడు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ మాట మార్చారని అన్నారు. ప్రతిపక్ష నేత హోదాలో తరచూ డిమాండ్లు మార్చడం సరికాదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఆందోళనలు చేస్తోందని ఆరోపించిన ఆయన, యువతకు తమ ప్రభుత్వం ఎలాంటి అన్యాయం చేయదని స్పష్టం చేశారు.

## విరాళంలో తిరకాసు!

(మొదటిపేజీ తరువాయి)

దర్శించుకున్న అనంతరం వారు రాజన్న ఆలయ నిత్యాన్నదాన సత్రానికి రూ.7,00,116 విరాళంగా అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మంగళవారం ఆలయ కార్యాలయా నికి చేరుకుని అభ్యంతరం వ్యక్తం చేశారు. లక్ష్మీ నారాయణ ఆరోగ్య పరిస్థితి బాగోలేదని, ఆయన మతిస్థిమితం కూడా సరిగా లేదని పేర్కొన్నారు. ఇంటి నుంచి కేవలం రూ.1 లక్ష విరాళంగా ఇస్తామని చెప్పి వెళ్లి, ఆలయానికి వచ్చాక రూ.7 లక్షలకు పైగా విరాళం అందజేశారని తెలిపారు.

### మానవతా దృక్పథంతో తిరిగివ్వాలి

వృద్ధుడి వైద్య చికిత్సకు అత్యవసరంగా నగదు అవసరమైందని, ప్రస్తుతం ఆసుపత్రి ఖర్చులకు కూడా డబ్బులు లేని పరిస్థితి నెలకొందని కుటుంబ సభ్యులు అధికారులకు వివరించారు. మానవతా దృక్పథంతో విరాళంగా ఇచ్చిన నగదును తిరిగి చెల్లిస్తే వృద్ధుడికి వైద్య సేవలు అందించగలమని కోరారు. ఇకపై ఆయన నగదు లేదా బంగారంతో ఆలయానికి వస్తే తమకు సమాచారం ఇవ్వాలని, ఆయన నుంచి ఎలాంటి విరాళాలు స్వీకరించవద్దని కూడా విజ్ఞప్తి చేశారు. అయితే, స్వామివారికి సమర్పించిన విరాళాలను తిరిగి చెల్లించే అవకాశం లేదని, ఇందుకు దేవాదాయ శాఖ నిబంధనలు ఉన్నాయని ఆలయ అధికారులు కుటుంబ సభ్యులకు వివరించారు. కాగా, వృద్ధ దంపతుల వైద్య అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ కుటుంబ సభ్యులు ఆలయ అధికారులకు ప్రత్యేక దరఖాస్తు సమర్పించారు.

## కాళేశ్వరంపై ఇన్ని అబద్ధాలా?

(మొదటిపేజీ తరువాయి)

నీటిమట్టం ఉన్నప్పటికీ మోటార్లను పూర్తిస్థాయిలో నడపడం లేదని హరీశ్‌రావు అన్నారు. 73 మీటర్ల నీటిమట్టం ఉన్నా మోటార్లు నడిచే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు నీటిని ఎత్తిపోసే చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రశ్నించిన తర్వాతే రెండు మోటార్లు ప్రారంభించారని, ప్రతిపక్షం నిలదీస్తే తప్ప ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా 22 రిజర్వాయర్లలో 12 టీఎంసీల నీటిని నిల్వ చేసే సామర్థ్యం ఉందని, ఇప్పటికి అవన్నీ నింపే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని అన్నారు. వరంగల్, కరీంనగర్ జిల్లాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇది పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని ఆరోపించారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లు నడిపి సాగునీరు అందిస్తామని ప్రకటించడంతో రైతులు నారుమడులు సిద్ధం చేసుకున్నారని, ఇప్పుడు నీటి సరఫరా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఒకవైపు మంత్రులు నీరు ఇస్తామని చెబుతుంటే, మరోవైపు కలెక్టర్ నీటి విడుదల నిలిపివేస్తున్నారని, ప్రభుత్వంలో సమన్వయం లేదని విమర్శించారు. పాకాల ప్రాజెక్టు కింద 29 వేల ఎకరాలు, రామప్ప ప్రాజెక్టు కింద 5,500 ఎకరాల ఆయకట్టు ఉందని, ప్రభుత్వ హామీలను నమ్మి రైతులు నాట్లు వేసుకున్నారని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు పాకాల, రామప్ప ప్రాజెక్టుల తూములు మూసేయడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. మంత్రుల ప్రకటనలు తప్పయితే ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేకపోతే క్రాప్ హాలీడే ప్రకటించి రైతులకు తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు ట్యాంకర్ల ద్వారా నీరు తెచ్చి నారుమడులు కాపాడుకుంటున్నారని, బిందెలు, సీసాలతో పత్తి పంటకు నీళ్లు పోస్తున్నారని హరీశ్‌రావు అన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- **మహిళా సంఘ భవనాల నిర్మాణానికి శ్రీకారం**
- **మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**



**ప్రజానావ, గజ్వేల్:** మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. ములుగు మండల పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ, మామిడ్యాల, నర్సంపల్లి, క్షీరసాగర్, తానేదార్‌పల్లి, వచ్చాయిపల్లి, తునికిబొల్లారం గ్రామాల్లో మహిళా సంఘ భవనాల నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పేదల సంక్షేమానికే పెద్దపీట వేస్తుందని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతోందని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలనే లక్ష్యంతో మహిళా సంఘ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రాధాన్యం లభిస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుతో పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్పంచులు లహరి శ్రీధర్‌రెడ్డి, ఎల్ల పోచయ్య, ముత్యం రెడ్డి, మమత కనకయ్య, అనురాధ సత్యనారాయణ, మచ్చల కృష్ణ, వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ప్రభాకర్ గుప్తా, జెడ్పీ మాజీ కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు తమ్మలి శ్రీనివాస్, సహకార సంఘం మాజీ చైర్మన్ పోచిరెడ్డి, మాజీ సర్పంచ్ సత్తయ్యచారి, ఉపసర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు ప్రదీప్ రెడ్డి, అనిల్ చారి, రంగయ్య, కవిత, కృష్ణ గౌడ్, నాయకులు శ్రీధర్ రెడ్డి, మణి పవన్ రెడ్డి, మల్లారెడ్డి, స్వామి, రాజ్‌కుమార్, గాలయ్య, జహంగీర్, మాజీ సర్పంచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందుతునికి 10 ఏళ్ల జైలు, రూ.2 వేల జరిమానా

- **పోలీసు, ప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు వరుస శిక్షలు**
- **శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను, పిపి, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**



**ప్రజానావ, సిరిసిల్ల :** మైనర్ బాలిక పై లైంగిక వేధింపుల(పోక్సో) కేసులో నిందితుడుకి 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 2,000 జరిమానా విధిస్తూ సిరిసిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్ మంగళవారం తీర్పు వెల్లడించినట్టు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. సిరిసిల్ల లోని బివై నగర్ కి చెందిన వేముల శ్రీనివాస్ అనే వ్యక్తి మైనర్ బాలికను లైంగిక వేధింపులకి గురి చేసిన విషయంలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి ఫోన్ ద్వారా సమాచారం అందించగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి పిర్యాదు మేరకు సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అప్పటి సిరిసిల్ల టౌన్ ఎస్సై శ్రీకాంత్ దర్యాప్తు అనంతరం నిందితుడినీ రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేశారు. కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ జనార్ధన్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 8 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్ వాదించగా, శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలు పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన వేముల శ్రీనివాస్ కి 10 సంవత్సరాలు జైలు శిక్ష,రూ. 2000 జరిమాన విధించారు. సమాజంలో నేరం చెసిన వారు ఎవరు కుడా శిక్షల నుండి తప్పించుకోలేరని, శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యహాత్మకంగా న్యాయ నిరూపణ, న్యాయ విచారణ జరిపి శిక్షలు పడేల చేస్తారని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కేసులో పకడ్బందిగా దర్యాప్తు జరిపి నిందితుడికి శిక్ష పడేలా కృషి చెసిన అప్పటి విచారణ అధికారి శ్రీకాంత్, ప్రస్తుత సిఐ శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్, కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ జనార్ధన్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్, పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల లను జిల్లా ఎస్పీ అభినందిచారు. మైనర్లపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీస్ యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు.

## ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణా రావుకి రాష్ట్ర మంత్రి హోదా

**ప్రజానావ, పెద్దపల్లి :** తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విప్‌లు అయిన చింతకుంట విజయరమణ రావు కి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరేశం కి రాష్ట్ర మంత్రి హోదాను కల్పిస్తూ G.O.Rt.No.1064 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ విప్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న చింతకుంట విజయరమణ రావు కి రాష్ట్ర మంత్రి హోదా కల్పించడం పట్ల పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, స్టేట్ వారెంట్ ఆఫ్ ప్రిసిడెన్స్‌లోని ఆర్టికల్–18 ప్రకారం రాష్ట్ర మంత్రి హోదాకు సంబంధించిన అన్ని అధికారిక ప్రోటోకాల్‌లు, మర్యాదలు చింతకుంట విజయరమణ రావుకి వర్తిస్తాయి. ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి, శాసనసభలో ప్రభుత్వ తరఫున సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్న చింతకుంట విజయరమణ రావు కి రాష్ట్ర మంత్రి హోదా కల్పించడం ఆయన సేవలకు ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపుగా భావిస్తున్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారానికి.. ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలి

- **జిల్లా ఎస్పీ మహేష్ బీ. గితే**
- **తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ**



**ప్రజానావ, సిరిసిల్ల :** వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులను అధికారులు బాధ్యతగా చట్టపరిధిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను నిరంతరం పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మంగళవారం తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులను అధికారులు బాధ్యతగా చట్టపరిధిలో పరిష్కరించాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి పోలీసు సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించాలని తెలిపారు. స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని, విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ నాగేశ్వరరావు, ఎస్ఐ లు ఉపేంద్ చారి, మల్లేష్, సిబ్బంది ఉన్నారు.

# సింగరేణి మెడికల్ బోర్డు ఫలితాలపై పునఃసమీక్ష

- **యాజమాన్యానికి ఏఐటీయూసీ నేతల వినతి పత్రాలు**
- **అనారోగ్యంతో ఉన్న కార్మికులకు తీవ్ర అన్యాయం**

**ప్రజానావ, కొత్తగూడెం :** ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించిన కార్పొరేట్ మెడికల్ బోర్డు ఫలితాలపై పునఃసమీక్ష చేపట్టి బాధిత కార్మికులకు న్యాయం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) యాజమాన్యాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపు మేరకు మంగళవారం సింగరేణి వ్యాప్తంగా అన్ని మైన్స్, విభాగాల్లో వినతిపత్రాలు సమర్పించారు. పిలుపులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి వ్యాప్తంగా సుమారు 2 వేల మంది కార్మికులు ఏళ్ల తరబడి మెడికల్ బోర్డు కోసం ఎదురు చూస్తుండగా, కేవలం 120 మందికి మాత్రమే బోర్డు నిర్వహించడం అన్యాయమని పేర్కొన్నారు. వారిలో 28 మంది కార్మికులకు మెడికల్ బోర్డుకు హాజరుకావాల్సిన సమాచారం కూడా సకాలంలో అందకపోవడం యాజమాన్య నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిం చారు. హాజరైన 120 మంది కార్మికుల్లో వలం 24 మందిని మాత్రమే ఇన్వాలిడేషన్‌కు అర్హులుగా ప్రకటించడం గతంలో నిర్వహించిన మెడికల్ బోర్డులతో పోలిస్తే అత్యంత తక్కువ శాతమని తెలిపారు. బొగ్గు గనుల్లో ముఖ్యంగా అండర్‌గ్రౌండ్‌లో దశాబ్దాలుగా పని చేస్తున్న కార్మికులు కీళ్ల నొప్పులు, వెన్నెముక సమస్యలు, శ్వాసకోశ వ్యాధులు తదితర తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతు న్నప్పటికీ, వాటిని సమగ్రంగా పరిగణనలోకి తీసుకోకుండా ఫలితాలు ప్రకటించడం వల్ల నిజంగా అనారోగ్యంతో ఉన్న కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో దరఖాస్తు చేసుకుని ఇప్పటికీ మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్న కార్మికులందరికీ తక్షణమే మరో సారి కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించాలని, ప్రతి కార్మికుడి ఆరోగ్య పరిస్థితిని నిష్పాక్షికంగా పరిశీలించి అర్హులైన వారిని ఇన్వాలిడేషన్ చేసి, వారి వారసు లకు ఉద్యోగాలు కల్పించి కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని యాజమాన్యాన్ని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, ఉపాధ్యక్షుడు కత్తర్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్‌నినో నేపథ్యంలో రైతులకు అవగాహన

**ప్రజానావ, వేములవాడ రూరల్:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం, చెక్కపల్లి గ్రామపంచాయతీలతో పాటు వట్టెంల గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో ఎల్‌నినో ప్రభావం,నీటి కొరత నేపథ్యంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. తక్కువ నీటితో సాగు చేయగల కంది,రాగి,జొన్న, ఆముదం,ప్రొద్దుతిరుగుడు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. నీటి వనరులు మరింత తగ్గే అవకాశం ఉందని,నీటి యాజమాన్యంపై దృష్టి సారించి పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవాలని రూరల్ మండల వ్యవసాయ అధికారిణి వినీత, నీటిపారుదల శాఖ ఏఈ, వ్యవ సాయ విస్తరణ అధికారులు అనూష,మసూద్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచ్లు, కార్యదర్శులు ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు

# అదనపు కట్నం వేధింపులు.. కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితురాలు

- **భర్త, కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**
- **కలెక్టరేట్ ఎదుట బైఠాయించి న్యాయం కోరిన మహిళ**



**ప్రజానావ, పెద్దపల్లి :** అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేసి ఇంటి నుంచి వెళ్లగొట్టారని ఆరోపిస్తూ భర్తతో పాటు ఆయన కుటుంబ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్దపల్లి జిల్లాకు చెందిన భజ్జురి రేఖలత సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బైఠాయించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, పెద్దపల్లికి చెందిన రేఖలతకు భీమారం ప్రాంతానికి చెందిన ప్రవీణ్ కుమార్‌తో వివాహం జరిగింది. పెళ్లైన కొంతకాలం వరకు దాంపత్య జీవితం సజావుగానే సాగినప్పటికీ, అనంతరం అదనపు కట్నం తీసుకురావాలంటూ భర్త, ఆయన కుటుంబ సభ్యులు శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. గతంలో ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా, పెద్దల సమక్షంలో జరిగిన పంచాయితీలో ఇకపై సక్రమంగా చూసుకుంటానని భర్త హామీ ఇచ్చాడని తెలిపారు. అయితే ఆ హామీని నిలబెట్టుకోకుండా ఇంటికి తీసుకెళ్లకుండా వాట్సాప్ సందేశాలు, నోటీసుల ద్వారా వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపించారు. అలాగే తన వద్ద ఉన్న బంగారు ఆభరణాలను తీసుకుని, తనపై భౌతిక దాడులకు పాల్పడ్డాడని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఎలాంటి ఆర్థిక ఆధారం లేకుండా పెద్దపల్లిలో అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని రేఖలత తెలిపారు. భర్త, ఆయన కుటుంబ సభ్యులు తోటి కోడలు, బావల నుంచి తనకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికార యంత్రాంగం వెంటనే స్పందించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## కేటీఆర్ రైతు సదస్సుకు భారీగా తరలిన పెద్దపల్లి బీఆర్ఎస్ శ్రేణులు

**ప్రజానావ, పెద్దపల్లి :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు (కేటీఆర్) మంచిర్యాల నియోజక వర్గంలోని లక్షట్ పేట్ నిర్వహిస్తున్న రైతు సదస్సుకు పెద్దపల్లి నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ బలంగా వినిపిస్తోందన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు రైతు సదస్సులో దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తెగిపోయిన చీకుపల్లి ఇసుక వాగు

- **తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ రాకపోకలకు అంతరాయం**
- **వరద ఉధృతికి కొట్టుకుపోయిన రహదారి.. నిలిచిపోయిన వాహనాల రాకపోకలు**
- **అత్యవసర సేవలకు తీవ్ర ఆటంకం.. వాగు దాటొద్దని అధికారుల హెచ్చరిక**





**ప్రజానావ, ములుగు:** గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో ములుగు జిల్లా వాజేడు మండలంలోని చీకుపల్లి–గొల్లగూడెం గ్రామాల మధ్య ఉన్న ఇసుక వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ప్రవాహం తీవ్రతకు వాగుపై ఉన్న రహదారి కొట్టుకుపోవడంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో స్థానిక గ్రామాలకే కాకుండా తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాలను అనుసంధానించే కీలక రహదారి మూసుకుపో యింది. రాకపోకలు నిలిచిపోవడంతో వాజేడు మండలంలోని పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలు అవసరమైన రోగులు, గర్భిణులు ఆస్పత్రులకు చేరుకోలేని పరిస్థితి నెలకొంది. గ్రామాలకు నిత్యావసర సరుకుల రవాణా కూడా పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు అవస్థలు పడుతు న్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న స్థానిక అధికారులు, పోలీసులు అప్రమత్తమై సహాయ క చర్యలు చేపడుతున్నారు. వరద ప్రవాహం అత్యంత ప్రమాదకరంగా ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ వాగు దాటేందుకు ప్రయత్నించవద్దని ప్రజలకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# మోడిఫైడ్ సైలెన్సర్లపై పోలీసుల ఉక్కుపాదం

- **రోడ్డు రోలర్‌తో 40 బుల్లెట్ బైక్‌ల సైలెన్సర్ల ధ్వంసం**
- **అధిక శబ్దాలతో ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవు: ఎస్పీ నరసింహ**




**ప్రజానావ, సూర్యాపేట:** నిబంధనలకు విరుద్ధంగా బుల్లెట్ బైక్‌ల సైలెన్సర్లను మార్చి అధిక శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వాహనదారుల పై కోదాడ పట్టణ, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కఠిన చర్యలు చేపట్టారు. ప్రత్యేక తనిఖీల్లో గుర్తించిన 40 మోడిఫైడ్ సైలెన్సర్లను స్వాధీనం చేసుకుని జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని రంగాథియేటర్ చౌరస్తాలో రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అధిక శబ్దాలతో వాహనాలు నడుపుతూ ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులు, రోగులు, చిన్నారులకు ఇబ్బందులు కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీ అమర్చిన అసలు సైలెన్సర్లనే ఉపయోగించాలని, నిబంధనలు ఉల్లంఘించి మోడిఫైడ్ సైలెన్సర్లు వాడితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. పట్టణంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పేర్కొన్నారు. యువత ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆదర్శంగా ఉండాలని, వేగవంతమైన డ్రైవింగ్, ప్రమాదకర విన్యాసాలకు దూరంగా ఉండి రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ శివశంకర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్‌లో రూ.10 కోట్ల బంగారు ఆభరణాలు సీజ్

- **హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిటీ నంబర్ లేకుండా విక్రయాలపై బీఐఎస్ అధికారుల దాడులు**



**ప్రజానావ, వరంగల్ :** వరంగల్ నగరంలోని పలు బంగారు ఆభరణాల దుకాణాల్లో భారతీయ ప్రమాణాల సంస్థ (బీఐఎస్) అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిటీ (హెచ్‌యూఐడీ) నంబర్ లేకుండా విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించి భారీ మొత్తంలో బంగారు ఆభరణాలను సీజ్ చేశారు. వివిధ దుకాణాల నుంచి సుమారు 8 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోగా, వాటి విలువ దాదాపు రూ.10 కోట్లుగా ఉంటుందని అధికారులు వెల్లడించారు. వినియోగదారుల నుంచి అందిన ఫిర్యాదుల ఆధారంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్న అధికారులు, నిబంధనలకు విరుద్ధంగా హాల్‌మార్క్ లేకుండా బంగారు ఆభరణాల విక్రయాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# ప్రజలకు సమర్థవంతంగా సేవలందించాలి

- **పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**ప్రజానావ, పెద్దపల్లి :** ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా, నాణ్యంగా అందించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ గుండారం ఎంపీపీఎస్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య ంద్రం, నూతన తహసీల్దార్ కార్యాలయం, ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియ, పెంచికల్‌పేట్ గ్రామంలోని సింగరేణి భూములు, రామగిరి నూతన తహసీల్దార్ కార్యాలయం, మేడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్ స్థలాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గుండారం ఎంపీపీఎస్. పాఠశాలలో ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అదనపు బోధన అందించాలని, ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే ప్రతీ విద్యార్థికి చదవడం, రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు పూర్తిస్థాయిలో అలవడేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించిన కలెక్టర్ బోధన, విద్యార్థుల హాజరు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిశీలించి విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. కమాన్‌పూర్ మండలంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన అనంతరం, మిగిలి ఉన్న చిన్నచిన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఆగస్టు 1 నుంచి కొత్త భవనం నుంచే తహసీల్దార్ కార్యాలయ కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతీ దశను కచ్చితత్వంతో అమలు చేయాలని ఆదేశించారు. స్టాప్ డయేరియా కార్యక్రమం ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) కార్యక్రమాలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో కమాన్ పూర్ తహసీల్దార్ వాసంతి, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు వరలక్ష్మి, జగదీశ్, రామగిరి తదితర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీని సందర్శించిన మిజోరాం స్పీకర్

**స్వాగతించి సత్కరించిన స్పీకర్ ప్రసాద్ కుమార్**

**ప్రజానావ, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర శాసన సభను మిజోరాం రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ పూ లాల్ బిక్తామా ఆయన సతీమణి వాన్ లాల్ రుటిలు సందర్శించారు. వారికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ స్వాగతం పలికారు. అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్ లో సమావేశమైన ఇరు రాష్ట్రాల స్పీకర్లు, అసెంబ్లీల సమావేశాల నిర్వా హణ, పనితీరు, పద్ధతులపై చర్చించారు. ఈసంద ర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ తరుపున మిజోరాం స్పీకర్ ని, వారి సతీమణిని శాలువాతో సత్కరించి మెమొంటోను బహూకరించారు. కౌన్సిల్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి, లెజిస్లేటివ్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

EDITORIAL



# ఉరుముతున్న యుద్ధమేఘాలు!

రష్యా–ఉక్రెయిన్ యుద్ధం డా మళ్లీ తీవ్రస్థాయికి చేరింది. నియంతల కారణంగా ప్రపంచానికి శాంతి లేకుండా పోతోంది. వాళ్లు,వాళ్లు కొట్టుకు చస్తున్నా ఫర్వాలేదు..ఇందులో మిగతా దేశాలు తల్లడిల్లి పోతున్నాయి. ముఖ్యంగా అమెరికా మళ్లీ ఇరాన్ పై భీకరదాడులుకు దిగుతోంది. ట్రంప్‌ను అంతమొందిస్తాం అంటూ ఇరాన్‌లో పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. అలాగే ప్రపంచంలోని అమెరికన్లు జాగ్రత్తగా ఉండాలంటూ అమెరికా ప్రజలకు హెచ్చరికలు చేసింది. ఈ క్రమంలో యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చనుందన్న సంతాలు వస్తున్నాయి. దీంతో చమురు సమస్యలు మళ్లీ మొదటికి అన్నట్లుగా పరస్థితులు కనిపిస్తున్నాయి. ఇరాన్‌ను సర్వనాశనం చేసే వరకు వదలనని ట్రంప్ భీష్మించుకున్నారు. ఇప్పుడు ఇజ్రాయిల్ వెనక్కి తగ్గగా అమెరికానే యుద్ధాన్ని ఎగదోస్తోంది.

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు మళ్లీ కమ్ముకోవడంతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితికి చేరాయి. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం డా మళ్లీ తీవ్రస్థాయికి చేరింది. నియంతల కారణంగా ప్రపంచానికి శాంతి లేకుండా పోతోంది. వాళ్లు,వాళ్లు కొట్టుకు చస్తున్నా ఫర్వాలేదు..ఇందులో మిగతా దేశాలు తల్లడిల్లి పోతున్నాయి. ముఖ్యంగా అమెరికా మళ్లీ ఇరాన్ పై భీకరదాడులుకు దిగుతోంది. ట్రంప్‌ను అంతమొందిస్తాం అంటూ ఇరాన్‌లో పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. అలాగే ప్రపంచంలోని అమెరికన్లు జాగ్రత్తగా ఉండాలంటూ అమెరికా ప్రజలకు హెచ్చరికలు చేసింది. ఈ క్రమంలో యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చనుందన్న సంతాలు వస్తున్నాయి. దీంతో చమురు సమస్యలు మళ్లీ మొదటికి అన్నట్లుగా పరస్థితులు కనిపిస్తున్నాయి. ఇరాన్‌ను సర్వనాశనం చేసే వరకు వదలనని ట్రంప్ భీష్మించుకున్నారు. ఇప్పుడు ఇజ్రాయిల్ వెనక్కి తగ్గగా అమెరికానే యుద్ధాన్ని ఎగదోస్తోంది. మరోవైపు అమెరికా భూతల దాడికి దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇరాన్ హెచ్చరించింది. అమెరికా–ఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేసినా గట్టిగా బదులిస్తామని స్పష్టం చేసింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి మాట్లాడుతూ అమెరికాతో కుదిరిన అవగాహన ఒప్పందం స్పష్టంగా ఉంది. అందులో ఎలాంటి సందిగ్ధత లేదు. ఒప్పందం చిన్నదే అయినా మొత్తం 14 క్లాజ్‌లు ఉన్నాయి. హార్ముజ్ జలసంధి భవిష్యత్ నిర్వహణ బాధ్యత ఇరాన్ చెందుతుంది. ఈ అంశాన్ని ఒమన్‌తో పాటు ప్రాంతీయ దేశాలతో చర్చిస్తూ ముందుకు తీసుకెళ్తాం. ఒప్పందంలోని నిబంధనలు స్పష్టంగా ఉన్నందున, వాటిని ఉల్లంఘించడానికి అమెరికాకు ఎలాంటి అవకాశం లేదని తెలిపారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై సైనిక చర్యలు విస్తరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునే సైనిక సామర్థ్యం అమెరికాకు ఉన్నప్పటికీ.. దాన్ని ఎక్కువ రోజులు అధీనంలో ఉంచుకోవడం అంత సులభం కాదని భద్రతా నిపుణులు చెబుతున్నారు. ఒక వేళ ఆక్రమణకు దిగితే ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. బుషెహర్ ప్రావిన్స్ తీరానికి 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖర్గ్ ద్వీపం ఇరాన్ చమురు ఎగుమతులకు ప్రధాన కేంద్రం. ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధం దాదాపు ఐదు నెలలు కావస్తోంది. అయినా అగ్గి చల్లారడం లేదు. ఒప్పందం చేసుకున్న తరవాత డా ట్రంప్ మళ్లీమళ్లీ దాడులకు తెగిస్తున్నారు. తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండ బోతోంది. వారు రాజీ పడాలనుకుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ గతంలోనే స్పష్టం చేశారు. శాంతి ఒప్పందానికి చిల్లు పెట్టారని, ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా–ఇరాన్ మధ్య ప్రస్తుతానికి చర్చలు జరగడం లేదు. ఇకపై మంచివాడిగా ఉండను అని గతంలో ట్రంప్ చేసిన హెచ్చరికలు తాజా పరిస్థితికి అద్దం పడుతున్నాయి. అమెరికా–ఇరాన్ మధ్య ఉన్న సున్ని తమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచదేశాలు డా పెద్దగా స్పందించడం లేదు. ఏ దేశం డా ఈ సుదీర్ఘ యుద్ధానికి అడ్డుపడడం లేదు. ఇరాన్ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ట్రంప్ భావిస్తున్నారు. అయితే ఇరాన్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. తాడోపేడో తేల్చుకునేదాకా వదిలేది లేదని హెచ్చరికలు చేస్తోంది. అలాగే అమెరికా స్థావరాలపై భీకర దాడులు చేస్తోంది. ఈక్రమంలో ఈ యుద్ధం ఇప్పట్లో ముస్తుందని అనుకోవడానికి లేదు. ప్రపంచదేశాలు ఏకమైతే తప్ప యుద్ధ పరిస్థితులను అదుపు చేయడం అసాధ్యంగా కనిపిస్తోంది.

ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా – ఇరాన్ మధ్య ప్రస్తుతానికి చర్చలు జరగడం లేదు. ఇకపై మంచివాడిగా ఉండను అని గతంలో ట్రంప్ చేసిన హెచ్చరికలు తాజా పరిస్థితికి అద్దం పడుతున్నాయి. అమెరికా–ఇరాన్ మధ్య ఉన్న సున్ని తమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచదేశాలు డా పెద్దగా స్పందించడం లేదు. ఏ దేశం డా ఈ సుదీర్ఘ యుద్ధానికి అడ్డుపడడం లేదు. ఇరాన్ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ట్రంప్ భావిస్తున్నారు. అయితే ఇరాన్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు.



## గోదావరి వంతెనపై మహిళను కాపాడిన స్థానికులు

**ప్రజానావ, బూర్గంపాడు:** కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ మహిళ భద్రాచలం సమీపంలోని గోదావరి వంతెన వద్ద ప్రమాదకర పరిస్థితిలో ఉండగా స్థానికులు, వాహనదారులు అప్రమత్తంగా స్పందించి ఆమెను సురక్షితంగా కాపాడారు. అనంతరం సమాచారం అందుకున్న బూర్గంపాడు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మహిళను భద్రంగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వివరాల ప్రకారం, ములకలపల్లి మండలం పొగళ్లపల్లి గ్రామానికి చెందిన గొళ్లమూడి శైలజ (37) కుటుంబ, ఆస్తి వివాదాల కారణంగా తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే జోక్యం చేసుకుని ఆమెను ప్రమాదం నుంచి రక్షించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల వద్ద శైలజ తన సొంత ఇంటి స్థలాన్ని తన మరిది గొళ్లపూడి రమేష్ అక్రమంగా ఆక్రమించుకున్నారని, తన భర్తపై అన్యాయంగా పలు కేసులు నమోదు చేయించి వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గత ఐదు నెలలుగా సంబంధిత అధికారులను ఆశ్రయించినప్పటికీ సరైన న్యాయం జరగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం శైలజకు కౌన్సెలింగ్ నిర్వహించిన పోలీసులు, ఆమె ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలపై చట్టపరంగా విచారణ చేపట్టి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# సూర్యాపేట రైల్వే సాధనకు నూతన కమిటీ విస్తరణ

- రాజకీయాలకు అతీతంగా 29 మందితో కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు
- 24న 10 వేల సంతకాల సేకరణకు శ్రీకారం



**ప్రజానావ, సూర్యాపేట:** సూర్యాపేటకు రైల్వే మార్గం సాధించాలనే లక్ష్యంతో ఏర్పాటైన రైల్వే సాధన సమితి నూతన కన్వీనింగ్ కమిటీని ప్రకటించింది. సమితి కన్వీనర్ దేగల జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఇప్పటికే ప్రకటించినట్లుగా దేగల జనార్ధన్‌ను కన్వీనర్‌గా, రాచూరి ప్రతాప్‌ను కో–కన్వీనర్‌గా నియమించారు. డాక్టర్ వూర రామ్మూర్తి, లింగంపల్లి భద్రయ్య, ఎన్. అయోధ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు గౌరవ సలహాదారులుగా, డాక్టర్ కె. రంగారెడ్డిని గౌరవ అధ్యక్షుడిగా నియమిస్తూ వివిధ సామాజిక రంగాలకు చెందిన మొత్తం 29 మంది సభ్యులతో రాజకీయాలకు అతీతంగా కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్‌లో మరిన్ని వర్గాల ప్రతినిధులను చేర్చుతూ కమిటీని మరింత విస్తరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వూర రామ్మూర్తి మాట్లాడుతూ సూర్యాపేటకు రావాల్సిన రైల్వే మార్గాన్ని మళ్లించడంతోనే ఉద్యమం ప్రారంభమైందని, రైలు సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. డాక్టర్ కె. రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా, ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉన్న సూర్యాపేటకు రైల్వే అవసరాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. గౌరవ సలహాదారు లింగంపల్లి భద్రయ్య మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకోవడంలో భాగంగానే రైల్వే సాధనను ప్రజల హక్కుగా భావించాలని అన్నారు. కో–కన్వీనర్ రాచూరి ప్రతాప్ మాట్లాడుతూ సూర్యాపేటకు రెండు రకాల రైలు మార్గాలు రావాల్సిందేనని, అది సాధించే వరకు ఉద్యమం ఆగదని, రైల్వే మార్గం మళ్లించడం వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. కమిటీ సభ్యుడు నల్లపాటి అప్పారావు ఈ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కన్వీనింగ్ కమిటీలో నూకల సుదర్శన్ రెడ్డి, డాక్టర్ ఏ. రమేష్ చంద్ర, కర్పూరపు రాజేందర్, నీల శ్రీనివాస్, గుండా హరినారాయణ, నల్లపాటి అప్పారావు, భయ్యా మల్లికార్జున్, మామిడి అంజయ్య, బొమ్మిడి లక్ష్మీనారాయణ, అంతటి విజయ్, గండూరి కృపాకర్, అప్పం శ్రీనివాస్, యామా ప్రభాకర్, పిట్టల వెంకటేశ్వర్లు, బోనాల రవీందర్, వీరేశం సికేరా, విజయ డయాగ్నస్టిక్ శ్రీనివాస్ రెడ్డి, వెన్న చంద్రారెడ్డి, సూపర్ సైదులు, చెరుకు వెంకన్న, అన్నపర్తి పద్మ, తోట శ్యాంసుందర్, తల్లమల్ల హసేన్, తీకుల్ల సాయిరెడ్డి, మతకాల చలపతిరావు, యాతాకుల రాజన్న సభ్యులుగా ఉన్నట్లు తెలిపారు. కార్యాలయ బాధ్యుడిగా అక్కినేపల్లి రామును నియమించారు. అలాగే ఈ నెల 24న వాణిజ్య భవన్ చౌరస్తాలో 10 వేల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. అదే రోజు ముఖ్య అతిథి చేత జెండా ఆవిష్కరణ కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. రైల్వే సాధన ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని, త్వరలో మరిన్ని జేఏసీలు ఏర్పాటు చేసి ఉద్యమాన్ని విస్తృతం చేస్తామని నాయకులు పేర్కొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి

- విద్యార్థులపై లాఠీచార్జ్ అమానుషం: సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్
- ఖమ్మంలో రాస్తారోకో.. న్యాయ విచారణకు డిమాండ్



**ప్రజానావ, ఖమ్మం:** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన మంత్రిని కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కోరారు. ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నిరసనగా ఆందోళన చేపట్టిన విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని ఖండిస్తూ ఖమ్మం బైపాస్ రోడ్డులో సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ ఉద్యోగాలు, ఉపాధి కల్పించడంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ రంగ నియామక పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు చోటుచేసుకోవడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. లీకేజీ ఘటనకు బాధ్యులైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. దేశంలో నియంతృత్వ ధోరణి పెరిగిపోయిందని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఇటీవల జరిగిన లాఠీచార్జ్ ఘటనలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను అణిచివేసే ప్రభుత్వాలు ఎక్కువ కాలం కొనసాగలేవని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాస్తారోకో కారణంగా బైపాస్ రోడ్డుపై కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, అజ్మీర రామ్మూర్తి, మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పగడాల మల్లేష్, దండు ఆదినారాయణ, మిడికంటి వెంకట్‌రెడ్డి, సీహెచ్ సీతామహాలక్ష్మి , యంగల ఆనందరావు, కూచిపూడి రవి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, నానబాల రామకృష్ణ, వివిధ ప్రజాసంఘాల నాయకులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో లాఠీచార్జ్‌ని ఖండించిన ఏఐఎస్ఎఫ్

### పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థి, యువజన సంఘాల పై పోలీసులు జరిపిన లాఠీచార్జ్‌ని ఆల్ ఇండియా స్టూడెం ట్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండించింది. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన నిరసన సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బలుముల ప్రేమ్ కుమార్ మాట్లాడారు. ప్రశ్నించే విద్యార్థులపై లాఠీల ప్రయోగం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చని విమర్శించారు. 2014 నుంచి దేశంలో సుమారు 152 ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యా యని, ఇటీవల జరిగిన నీట్ పేపర్ లీకేజీ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారం లోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహ ణలో విఫలమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, ఫన్నీ, అర్జున్, చరణ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సబ్జెక్ట్ ఫోరం ఏర్పాటు చేస్తాం

### పండిత సంఘం జిల్లా అధ్యక్షుడు బూరోజు గిరిరాజాచారి

**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** వనపర్తి జిల్లాలో తెలుగు భాషాభివృద్ధికి, విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను పెంపొందించడానికి త్వరలోనే తెలుగు సబ్జెక్ట్ ఫోరం ఏర్పాటు చేస్తామని పండిత సంఘం జిల్లా అధ్యక్షుడు, తెలుగు భాషా పండితుడు బూరోజు గిరిరాజాచారి తెలిపారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న రెండవ విడత తెలుగు భాషా పండితుల వృత్త్యంతర శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇతర సబ్జెక్టుల మాదిరిగానే తెలుగు భాషకు కూడా ఫోరం అవసరమని, పది రోజుల్లో దీనిని తప్పకుండా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండితులు కంటె నిరంజనయ్య, జయంత్ రెడ్డి, భైరోజు చంద్రశేఖర్, రాజారెడ్డి, భాను ప్రకాష్, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ప్రజాస్వామ్యవాదులపై దాడి అమానుషం

**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులు, ప్రజాస్వామ్య వాదులపై పోలీసులు జరిపిన దాడి అత్యంత అమానుషమని తెలంగాణ జనసమితి వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాదర్ బాషా మండిపడ్డారు. నీట్ పేపర్ లీకేజీ, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రశ్నిస్తే లాఠీలు, రబ్బర్ బుల్లెట్లతో దాడి చేయడం దారుణమన్నారు. ఈ అరాచకానికి పాల్పడిన పోలీసు అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, నీట్ అక్రమాలపై విచారణ జరిపి విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యయుతంగా పోరాడే వారి హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# ఓటరు జాబితా డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

- ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశం
- తప్పుల్లేని ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యమని స్పష్టం



**ప్రజానావ, సంగారెడ్డి:** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పారదర్శక ఓటరు జాబితాను రూపొందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే భారత ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నందున అన్ని ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లాలో ఎస్ఐఆర్ పురోగతిని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు సగటున 70 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా నారాయణఖేడ్‌లో 85 శాతం, అందోల్‌లో 80 శాతం, జహీరాబాద్‌లో 75 శాతం, సంగారెడ్డిలో 71 శాతం, పటాన్‌చెరులో 52 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో నిర్వహించిన సమీక్షలో అన్ని నియోజకవర్గాల్లో డిజిటలైజేషన్‌ను మరింత వేగవంతం చేసి గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో వార్డు అధికారులు, వాలంటీర్ల సహకారంతో పనులను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చేపట్టాలని, వలస వెళ్లినవారు, మృతి చెందినవారు, డబుల్ ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించి తప్పుల్లేని పారదర్శక ఓటరు జాబితాను సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# పోడు రైతులకు అండగా ప్రభుత్వం

- గిరిజనులపై అక్రమ దాడులు సహించేది లేదు
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- బాధిత రైతులు, గిరిజన మహిళలను పరామర్శించి భరోసా
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం



**ప్రజానావ, మణుగూరు:** పోడు భూముల విషయంలో గిరిజన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎలాంటి పరిస్థితుల్లోనూ వారు అధైర్యపడాల్సిన అవసరం లేదని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. గిరిజనులపై అమానుషంగా, చట్టవ్యతిరేకంగా వ్యవహరించే అటవీశాఖ అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని వేములూరు, మనుబోతులపాడు గ్రామాల్లో ఇటీవల జరిగిన పోడు భూముల ఘటనల్లో బాధితులైన గిరిజన రైతులను ఎమ్మెల్యే స్వయంగా పరామర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోడు రైతుల హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. వేములూరు ఘటనలో గాయపడిన రైతుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, స్థానిక సర్పంచ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడి సహకారంతో బాధితులకు భద్రాచలంలో మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం మనుబోతులపాడులో అటవీశాఖ అధికారుల దాడికి గురైన గిరిజన మహిళలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. మహిళలపై బూట్లు, కర్రలతో విచక్షణారహితంగా దాడి చేయడం, సంపత్ అనే అధికారి ఓ గిరిజన మహిళను జుట్టు పట్టుకుని నేలకేసి పడేసి కాలితో తొక్కిన ఘటనను తీవ్రంగా ఖండించారు. దురుసుగా ప్రవర్తించిన అధికారి సంపత్‌ను ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేసిందని, ఘటనకు బాధ్యులైన ఎఫ్ఆర్ఓతో పాటు మరో ముగ్గురు అధికారులకు మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో గిరిజనుల పట్ల ఎవరైనా అక్రమంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అశ్వాపురం మండలం ఎలకలగూడెం గ్రామానికి చెందిన గొర్రె సత్యం ఇటీవల మృతి చెందడంతో ఆయన నివాసానికి వెళ్లి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్‌బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

### కలెక్టర్ ఆదర్శ్ సురభి

**విద్యార్థులకు బహుమతుల అందజేత**

**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** బాలికల విద్యాభివృద్ధి, ఉన్నత విద్యలో ప్రోత్సాహమే లక్ష్యంగా మంగళవారం పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో విలేజెస్ ఇన్ పార్ట్‌నర్‌షిప్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల కార్యక్రమం వైభవంగా జరిగింది. విఐపి వ్యవస్థాపకులు నాగేంద్ర స్వామి నేతృత్వంలో జరిగిన ఈ వేడుకకు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛంద సంస్థలు బాలికల విద్య కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థినులు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, కష్టపడి చదివి లక్ష్యాలను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.



## మెడికల్ అన్‌ఫిట్ విధానాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలి

- దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడిని అన్‌ఫిట్ చేసి వారసులకు ఉద్యోగాలు కల్పించాలి
- నల్ల బ్యాడ్జీలతో హెచ్ఎంఎస్ నిరసన
- 30 నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించకపోవడంపై ఆగ్రహం

**ప్రజానావ, నస్పూర్:** దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడిని మెడికల్ అన్‌ఫిట్ చేసి వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సారయ్య డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో ఇటీవల నిర్వహించిన మెడికల్ బోర్డులో కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ, గత 30 నెలలుగా సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించకపోవడంతో సుమారు 2,000 మంది దరఖాస్తు చేసుకున్న కార్మికులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని, సర్వీస్ కాలం ముగింపు దశకు చేరుకుంటుండటంతో వారు ఆందోళనలో ఉన్నారని అన్నారు. బాయి బాట కార్యక్రమానికి వచ్చిన బీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లగా, జూలై 20లోపు మెడికల్ బోర్డు నిర్వహించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ఆమె యాజమాన్యాన్ని హెచ్చరించిన అనంతరం యాజమాన్యం బోర్డు నిర్వహించినట్లు ప్రకటించిందన్నారు. అయితే 120 మంది కార్మికులను మాత్రమే మెడికల్ బోర్డుకు పిలిపించి, అందులో కేవలం 24 మందిని మాత్రమే అన్‌ఫిట్‌గా ప్రకటించడం అన్యాయమని విమర్శించారు. దీంతో దరఖాస్తు చేసుకున్న వేలాది మంది కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గత 30 నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించడంలో గుర్తింపు సంఘాలు కూడా విఫలమయ్యాయని ఆరోపించారు. ఇకపై ప్రతి నెల రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహిస్తూ గతంలో అమలులో ఉన్న విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికుల హక్కుల సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టక తప్పదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు అనిల్‌రెడ్డి, సెంట్రల్ ఉపాధ్యక్షులు మీస కొమురయ్య, దుర్గం లక్ష్మణ్, రాచకొండ సురేష్, పులి రాజేందర్, ఎస్కే వలి, తన్వీర్, సమ్మన్న, శశిధర్, శ్రీనివాస్, మహేందర్, కుమార్, అనిల్, సందీప్ గౌడ్‌తో పాటు పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ కల్పించాలి

**కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నేతల వినతి**



**ప్రజానావ, పెద్దపల్లి :** జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మల్లవర్జల వంశీ విద్యానంద్, జిల్లా కార్యదర్శి నారాయణదాసు అశోక్ , తదితరులు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వినతిపత్రం అందజేశారు. జిల్లాలో వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో సుమారు 600 మందికి పైగా జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వానికి – ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న తమ పిల్లలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్నారని పేర్కొన్నారు. గత కొంతకాలంగా జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థలు జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ కల్పిస్తున్నాయని, జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కూడా ఈ విషయంలో సహకారం అందిస్తున్నారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుని విద్యా సంస్థలతో సమన్వయం చేసి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు పాలకుర్తి విజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టీకే శ్రీనివాస్, జిల్లా కమిటీ నాయకులు ముత్యాల నరసయ్య, జక్కుల సత్యనారాయణ, ఎండి జబ్బర్ ఖాన్, బాలసాని రాజయ్య, మంథని రమేష్, వీరమల్ల విద్యాసాగర్ రావు,ఆకుల రమేష్, తాటిపెల్లి శ్రీనివాస్, తిరుమల సురేష్, రంజిత్, జైపాల్, ఇబ్రహీం, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కోరుట్ల బస్ స్టేషన్ నుంచి ఆర్టీసీ బస్సు అపహరణ

**నలుగురు ద్విచక్ర వాహనదారులను ఢీ కొట్టిన దుండగుడు**



**ప్రజానావ, జగిత్యాల:** జగిత్యాల జిల్లాలో పట్టపగలు ఆర్టీసీ బస్సు చోరీకి గురైంది. కోరుట్ల బస్టాండ్ నుంచి ఆర్టీసీ బస్ ను అపహరించి నలుగురు వాహనదారులను గాయపరచాడు. కోరుట్ల బస్ స్టేషన్ లో కల్లూరు మోడల్ స్కూల్ పిల్లలు తీసుకొచ్చేందుకు పార్కింగ్ చేసిన బస్సును గుర్తు తెలియని వ్యక్తి అపహరించాడు. బస్సు డ్రైవర్ టీ కోసం బయటికి వెళ్ళగా బస్సులో ఎవరూ లేని సమయం చూసి దుండగుడు బస్సులు స్టార్ట్ చేసి నిజామాబాదు వైపు పరిగెత్తించాడు. టీ తాగుతూ గమనించిన డ్రైవర్ ప్రవీణ్ తన బస్సును ఎవరూ తీసుకెళ్తున్నారని చూసి బస్సులు వెంబడించాడు. బస్సును అపహరించిన వ్యక్తి స్పీడ్‌గా వెళుతూ ఎదురుగా వచ్చిన వాహనదారులను ఢీకొట్టాడు. దీంతో నలుగురు బైకిస్టులు గాయపడ్డారు. బస్సు డ్రైవర్ తో పాటు పోలీసులు మెట్ పల్లి నుండి బస్సును చేజింగ్ చేశారు. చివరకు జిల్లా సరిహద్దు గండి హనుమాన్ దేవాలయం వద్ద చెట్టును డీకొట్టి ఆర్టీసీ బస్సు ఆగిపోయింది. బస్సును అపహరించి తీసుకెళ్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ప్రయాణికు లేని బస్సులు అపహరించేందుకు యత్నించి పోలీసులు చిక్కడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులు లేదా విద్యార్థులు ఉండి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేదని ఆవేదన చెందుతున్నారు.

## ఓటరు జాబితా సవరణకు ప్రజాసేవా కేంద్రం

- ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదుకు జిల్లా న్యాయ సేవా సంస్థ ప్రత్యేక చొరవ
- ప్రజలకు సులభంగా సేవలు అందించడమే లక్ష్యమన్న ప్రధాన జిల్లా న్యాయమూర్తి పీ. ముక్తిద

**ప్రజానావ, కామారెడ్డి:** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమానికి సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తులను ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నమోదు చేసుకునేలా జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రజాసేవా కేంద్రాన్ని ప్రధాన జిల్లా న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్‌పర్సన్ పి. ముక్తిద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమానికి సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదులో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పత్రికా కథనాల ద్వారా తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా కోర్టు ప్రాంగణంలోనే తాత్కాలిక విస్తరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా న్యాయ సేవా సంస్థ తరఫున జిల్లా కలెక్టర్‌ను కోరగా, వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో కేంద్రాన్ని ఏర్పాటు చేయించిన జిల్లా పరిపాలనకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, న్యాయవాదుల గుమాస్తాలు, కక్షిదారులు, సాధారణ ప్రజలు ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణకు సంబంధించిన దరఖాస్తులను సులభంగా నమోదు చేసుకుని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎం. రాజేష్ చంద్ర, అదనపు జిల్లా కలెక్టర్ విక్టర్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి టి. నాగరాణి, సీనియర్ సివిల్ జడ్జి డా. సూర సుమలత, జూనియర్ సివిల్ జడ్జి బి. దీక్ష, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. నారాయణ, ప్రభుత్వ న్యాయవాది శ్యామ్ గోపాల్‌రావు, మండల రెవెన్యూ అధికారి హిమబిందు, కోర్టు ప్రధాన పరిపాలనాధికారి రాంచందర్, సూపరింటెండెంట్లు భుజంగరావు, వెంకట్ రెడ్డి, చంద్రసేన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- కేజీబీవీల్లో నాణ్యమైన విద్య, మెరుగైన వసతులపై ప్రత్యేక దృష్టి
- అదనపు కలెక్టర్ పీ. చంద్రయ్య
- కస్తూర్బా పాఠశాలలు, గ్రామపంచాయతీల్లో ఆకస్మిక తనిఖీలు.. అధికారులకు పలు ఆదేశాలు



**ప్రజానావ, నస్పూర్:** జిల్లా వ్యాప్తంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థినులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, పరిశుభ్రమైన వసతులు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య సూచించారు. హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామపంచాయతీ, లక్షెట్టిపేట, దండేపల్లి మండలం కర్ణపేట గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన పాఠశాలల పరిశుభ్రత, తరగతి గదులు, వసతి గృహాలు, భోజనశాల, వంటశాల, తాగునీటి సౌకర్యాలు, విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యత, బోధన విధానం, హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడంలో భాగంగా విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడి బోధన, వసతి, భోజన నాణ్యత, హాస్టల్ సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు, స్కూల్ కాంప్లెక్స్ పనులను వేగంగా పూర్తి చేసి త్వరగా వినియోగంలోకి తీసుకు రావాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాలలు, వసతి గృహాలు, గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా నిర్వహిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామపంచాయతీని సందర్శించి మురుగు కాలువల నిర్వహణ, పారిశుద్ధ్య పనులను సక్రమంగా చేపట్టాలని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి అవసరమైతే ఆయా కుటుంబాలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లక్షెట్టిపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరిసరాల్లో వీధిదీపాలు పనిచేయడం లేదని గుర్తించిన ఆయన విద్యుత్ శాఖ అధికారులను వెంటనే పిలిపించి మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో మండల పంచాయతీ అధికారి సుమన్, మండల విద్యాధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ప్రత్యేక అధికారులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యుత్ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేద పరిరక్షణకు కృషి చేయాలి

- జ్యోతిప్రజ్వలన చేసిన విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**ప్రజానావ, వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద–శాస్త్ర–స్మార్త–ఆగమ విద్వత్ సదస్సు మరియు వేద–స్మార్త పరీక్షా మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ గారికి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తితో స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేయగా, ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసా దాన్ని అందజేశారు. అనంతరం వేద–స్మార్త పరీక్షా మహోత్స వాల ప్రారంభానికి సంకేతంగా వేదపంతులతో కలిసి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జూలై 21 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించబడుతున్న ఈ మహోత్సవాల్లో భారతదేశంలోని వివిధ రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, చెన్నై, కేరళ తదితర ప్రాంతాల నుంచి సుమారు 170 మందికి పైగా వేద విద్యార్థులు, వేద పండితులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని పాల్గొంటున్నారు.

**ఈ సందర్భంగా నిర్వహిస్తున్న వేద – స్మార్త పరీక్షల్లో పాల్గొంటున్న వేద శాఖలు ఇవి:**

ఋగ్వేదం
కృష్ణ యజుర్వేదం
శుక్ల యజుర్వేదం (కాణ్వశాఖ, మాధ్యందిన శాఖ)
కృష్ణ యజుర్వేదం మైత్రాయణి శాఖ
సామవేదం (కౌథుమ శాఖ, రాణాయణి శాఖ)
సామవేదం – జైమినీయ శాఖ
అధర్వవేదం (శౌనక శాఖ, పైప్పలాద శాఖ)
స్మార్తం (ఆశ్వలాయన, ఆపస్తంబ సూత్రాలు)

ప్రారంభ సభలో ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, వేదాలు మన సనాతన ధర్మానికి మూలస్తంభాలని అన్నారు. వేదాలను పరిరక్షించడం అంటే ధర్మాన్ని పరిరక్షించినట్లేనని పేర్కొన్నారు. భారతదేశంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలు, ఆగమ శాస్త్ర విధానాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఇతర దేశాల ప్రజలు సైతం మన సంస్కృతిని అధ్యయనం చేస్తున్నారని తెలిపారు. వేద విద్యను భావితరాలకు అందించేందుకు ఇలాంటి వేద–స్మార్త పరీక్షలు ఎంతో ఉపయోగపడ తాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధితో పాటు ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తన లక్ష్యమని తెలిపారు. వేద విశ్వవిద్యాలయం ఏర్పాటు, సంస్కృత విద్యాభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఇప్పటికే అసెంబ్లీలో ప్రస్తావించినట్లు వెల్లడించారు. అలాగే ఈ నెల 30, 31 తేదీలు ఆగస్టు 1వ తేదీన నిర్వహించనున్న వరుణ యాగం ద్వారా సకాలంలో వర్షాలు కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, లోక శాంతి, లోక కళ్యాణం చేకూరాలని స్వామివారిని ప్రార్థించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి, వేద పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయ శర్మ, డీఈఓ నవీన్ కుమార్, ఆలయ అర్చకులు, వేద పండితులు, వేద విద్యార్థులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్‌లో ఆకస్మిక తనిఖీ

- విద్యార్థులతో మాట్లాడిన ఆర్డీఓ విజయకుమారి
- స్టడీ హాల్ నుంచి కిచెన్ వరకు అన్ని విభాగాల పరిశీలన.. సమస్యలపై ఆరా

**ప్రజానావ, బోధన్:** బోధన్ పట్టణంలోని బాలికల హాస్టల్‌ను ఆర్డీఓ విజయకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని స్టడీ హాల్, కిచెన్, డైనింగ్ హాల్, విద్యార్థినుల గదులు, మరుగుదొడ్లు తదితర విభాగాలను పరిశీలించి అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వారు నేర్చుకున్న పాఠ్యాంశాల గురించి ప్రశ్నించి వారి విద్యా ప్రగతిని తెలుసుకున్నారు. విద్యార్థినులు బాగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచిస్తూ వారికి పలు సూచనలు చేశారు. హాస్టల్‌లో ఎదురవుతున్న సమస్యలపై వార్డెన్‌తో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం స్టోర్‌రూమ్‌లోని నిత్యావసర సరుకులు, వండిన ఆహార పదార్థాలను పరిశీలించి వాటి నాణ్యతపై ఆరా తీశారు. అలాగే రీడింగ్ రూమ్, లైబ్రరీ, హాస్టల్ ప్రాంగణం, క్రీడా వసతులు, కూరగాయలు, ఇతర సరుకుల నాణ్యత, విద్యార్థులకు అందుబాటులో ఉన్న పుస్తకాలు, ఫ్యాన్లు, విద్యుత్ బల్బుల పనితీరు తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఈ తనిఖీలో స్థానిక తహసీల్దార్ విఠల్ ఆర్డీఓ వెంట పాల్గొన్నారు.



## మారుమూల గ్రామాల్లో తాగునీటి సమస్యలకు చెక్

- ప్రతి రైతు ఫామ్‌పాండ్ నిర్మించుకోవాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా
- అంబుగాంలో తాగునీరు, మౌలిక వసతులపై క్షేత్రస్థాయిలో సమీక్ష

**ప్రజానావ, ముథోల్:** మారుమూల గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. కుంటాల మండలంలోని అంబుగాం గ్రామంలో పర్యటించిన ఆయన గ్రామంలోని తాగునీటి వసతి, విద్యుత్ సరఫరా, టెలికాం సేవలు, ఇతర మౌలిక సదుపాయాలపై స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో గ్రామపంచాయతీ తీర్మానం చేసి ప్రతిపాదనలు పంపితే వెంటనే కొత్త బోరుబావి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. బోరుబావి ఏర్పాటు చేయనున్న ప్రాంతంతో పాటు సంబంధిత ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల సంరక్షణకు ఫామ్‌పాండ్‌లు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్న కలెక్టర్, ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో ఫామ్‌పాండ్ నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ఓ రైతు ఏర్పాటు చేసిన ఫామ్‌పాండ్‌ను పరిశీలించిన ఆయన, ఇప్పటికే నిర్మించుకున్న రైతులతో పాటు కొత్తగా ముందుకు వస్తున్న రైతులను అభినందించారు. గ్రామంలో మరిన్ని ఫామ్‌పాండ్‌లు ఏర్పాటు అయ్యేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అలాగే గ్రామంలో టెలికాం సేవల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూగర్భ జలాల పరిరక్షణలో ప్రతి గ్రామస్థుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డీపీఓ శ్రీనివాస్, డీఆర్‌డీఓ విజయ లక్ష్మి , ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, తహసీల్దార్ కమల్ సింగ్, ఎంపీడీఓ వనజ, సర్పంచ్ శివాజీ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### నూతనంగా నియమితులైన ఉద్యోగులకు

## విధుల నిర్వహణపై అవగాహన

**ప్రజానావ, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి తెలంగాణ ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసి నియమించిన 21 మంది నూతన ఉద్యోగులకు మంగళవారం ఆలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి ఎల్. రమాదేవి నూతనంగా నియమితులైన ఉద్యోగులకు దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలు, విధి నిర్వహణలో పాటించాల్సిన క్రమశిక్షణ, ఆలయ సేవా విధానాలపై సమగ్రంగా వివరించారు. ఆలయంలో భక్తులకు మర్యాదపూర్వకంగా సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే ఉద్యోగులు ఆలయ పవిత్రతను కాపాడుతూ, శాఖ నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని ఆమె తెలిపారు. సమయపాలన పాటించడం, కేటాయించిన విధులను నిబద్ధతతో నిర్వర్తించడం, భక్తులతో సౌమ్యంగా వ్యవహరించడం, సేవాభావంతో పనిచేయడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే ఆలయానికి సంబంధించిన గోప్యతా అంశాలను పరిరక్షించడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించడం, కార్యాలయ, ఆలయ క్రమశిక్షణను పాటించడం, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకుండా ఉండటం వంటి అంశాలను వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని సూచించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులు ప్రభుత్వ సేవా నియమావళిని అనుసరిస్తూ నిజాయితీ, పారదర్శకత, అంకితభావంతో విధులు నిర్వహించాలని, ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ఈవో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ నవీన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వంశీ మోహన్ శర్మ, ఆలయ ఇన్‌చార్జి స్థానాచార్యులు నమిలికొండ ఉమేష్, ఆలయ అర్చకులు, వేద పండి తులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన ఉద్యోగులు శ్రీ రాజరాజేశ్వర స్వామివారి సేవలో భాగస్వాములై భక్తులకు ఉత్తమ సేవలు అందించి, ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని అధికారులు ఆకాంక్షించారు.



## శివదూతి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన భద్రకాళి అమ్మవారు

- శాకంభరీ నవరాత్రి ఉత్సవాలు ఏడో రోజుకు చేరిక
- అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు, సీపీ



**ప్రజానావ, వరంగల్ :** వరంగల్‌లోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో నిర్వహిస్తున్న శాకంభరీ నవరాత్రి మహోత్సవాలు ఏడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తి స్వరూపిణి అమ్మవారిని శివదూతి మాతగా విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దశమహావిద్యలలోని కాళీ క్రమం ప్రకారం ఏడో రోజు అధిదేవత ఉగ్రమాతగా కొలువుదీరుతుందని, ఈమెను ఉగ్రతారగా కూడా పిలుస్తారని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. శుంభాసురుని వద్దకు శివుడిని దూతగా పంపిన అనంతరం అమ్మవారు శివదూతిగా ప్రసిద్ధి చెందారని, ఈ రూపంలో అమ్మవారిని ఆరాధించడం వల్ల అపరిష్కృతంగా ఉన్న వ్యవహారాలు సానుకూలంగా పరిష్కారమవుతాయని వివరించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వరంగల్ పోలీసు కమిషనర్ శ్వేతా రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జటోత్ రామ్‌చందర్ నాయక్ కూడా ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు.

# పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ ఉద్రిక్తం

- పూర్తిస్థాయి యుద్ధం చేస్తున్నామన్న ఇరాన్



**టెహ్రాన్ :** అమెరికా – ఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు. ప్రస్తుతం వలం సైనిక పరంగానే కాకుండా ఆర్థిక రంగంలో డా తీవ్ర పోరాటం కొనసాగుతోందని, ప్రజల జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వానికి అత్యంత కీలక బాధ్యతగా మారిందని ఆయన పేర్కొన్నారు. దేశం యుద్ధ పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రజల దైనందిన జీవితం దెబ్బతినకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పెజెష్కియన్ అన్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ప్రజల జీవన ప్రమాణాలను కాపాడడం ప్రస్తుతం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇరాన్ వ్యాప్తంగా అమెరికా దాడులు చేస్తోందని, ఆ పరిణామాలను దేశ ప్రజలు అంగీకరించాలని కోరారు. టీవల కొద్ది రోజులుగా అమెరికా–ఇరాన్ మధ్య వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడంతో ప్రపంచ చమురు సరఫరాపై డా ప్రభావం పడుతోంది. కానీ, ఇరు దేశాలు తమ తమ వైఖరిని మార్చుకోకపోవడంతో పరిస్థితి ఇంకా అనిశ్చితంగానే ఉంది

# కాంగ్రెస్ ధర్నాపై ఆప్ ఎదురుదాడి

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ ధర్నాపై ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ పార్టీకి చెందిన ఎంపీ సంజయ్ సింగ్ కాంగ్రెస్ నేతల్ని ప్రశ్నించారు. సీజేపీ నిరసనను కాంగ్రెస్ బలహీనపరుస్తోందని ఆయన ఆరోపించారు. సీజేపీ నిరసనను బలహీనపరిచేందుకు, మోడీజీ రాహుల్ గాంధీని తన నివాసంలో నిరసనకు ర్చోబెట్టారు అని ఆయన ఎక్స్‌లో రాశారు. ఇదే విషయంపై ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ నేత అతిషా సోషల్ మీడియాలో కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఇది అద్భుతం! సీజేపీ, సోనవ్ వాంగ్‌చుక్ నెల రోజులుగా జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్నారు. మోదీ ప్రభుత్వం వారితో చర్చలకు నిరాకరిస్తోంది. అదే సమయంలో, రాహుల్ గాంధీని ప్రధాని నివాసం బయట నిరసన తెలిపేందుకు అనుమతించారు. గంటలోపే మోదీ ప్రభుత్వం చర్చలు ప్రారంభించింది. వావ్!' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టారు.

# నీట్ పేపర్ లీక్‌పై స్పందించిన ప్రధాని

- పిల్లలను రెచ్చగొట్టదన్న మోడీ
- నిందితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



**న్యూఢిల్లీ :** నీట్ లీజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. పేపర్ లీక్ ఘర పాపమని, ఇలాంటివి మళ్లీ జరగడదని వ్యాఖ్యానించారు. బాధ్యులకు కఠిన శిక్ష విధించాలని, ఇలాంటి లీక్‌లను నివారించడం జాతీయ బాధ్యత అని పేర్కొన్నారు. 'మంగళ్ మిలన్' పేరిట మంగళవారం జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఈ మేరకు ప్రధాని మాట్లాడారు. ఆయన మాట్లాడిన అంశాలను ంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చలు జరిగేలా విపక్షాలు సహకరించాలి. రాజకీయంగా విభేదాలు ఉండొచ్చు. కానీ దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం కలిసి పనిచేయాల్సిన బాధ్యత ఎంపీలందరిపై ఉందని ప్రధాని సూచించారు. 'పిల్లలను రెచ్చగొట్టొద్దు. తప్పుడు మార్గంలోకి వెళ్లడం సులభం. కానీ తిరిగి సరైన మార్గంలోకి రావడం చాలా కష్టం. వారు సరైన మార్గంలో వెళ్లేలా చూసుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశంలో ప్రధాన పోటీ పరీక్షల్లో ఒకటైన నీట్ (జేఇఇ) మేలో నిర్వహించగా.. పేపర్ లీక్ ఆరోపణలతో జూన్‌లో మళ్లీ పరీక్ష నిర్వహించాల్సి వచ్చింది. సీబీఎస్ఈ 12వ తరగతిలో ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) విధానంలోనూ లోపాలు వెలుగుచూశాయి. అలాగే మరికొన్ని లీజీ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యా వ్యవస్థలో సంస్కరణలు అమలు చేయాలని డిమాండు చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన 'చలో పార్లమెంటు' తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వేల మంది సీజేపీ మద్దతుదారులు పార్లమెంటువైపు దూసుకురావడం, బారిడ్లను దాటి వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఢిల్లీ రణరంగాన్ని తలపించింది. ఈ నేపథ్యంలోనే మోదీ స్పందన వచ్చింది.

# పాక్‌తో సింధూనదీ జలాల ఒప్పందం

**న్యూఢిల్లీ :** సింధూ జలాల ఒప్పందం ప్రస్తుత రూపంలోనే మళ్లీ అమల్లోకి వచ్చే అవకాశమే లేదని తెలుస్తోంది. ఈ ఒప్పందాన్ని పునరుద్ధరించాల్సి వస్తే.. మార్పులు తప్పనిసరి అని భారత ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రదర్శిస్తోంది. అది డా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడితేనే సాధ్యమవు తుందని చెబుతోంది. ఈ మేరకు ప్రభుత్వవర్గాలను ఉటంకిస్తూ ఓ జాతీయ మీడియా కథనం పేర్కొంది. గతేడా ది పహల్గాం దాడి తర్వాత భారత ప్రభుత్వం ఆప రేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టి బుద్ధి చెప్పింది. ఇరు దేశాల మధ్య ఆరు దశాబ్దాలకుపైగా ఉన్న సింధూజ లాల ఒప్పందాన్ని నిలిపివేసింది. అయితే.. ప్రస్తుతా నికి ఆ ఒప్పందం నుంచి వైదొలగాలని ప్రభుత్వం ఆలోచించడం లేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. ఏ అంతర్జాతీయ ఒప్పందమైనా దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు తేలితే.. ఒక సార్వభౌమ దేశంగా దానిని రద్దు చేసే హక్కు భారత్‌కు ఉందని పేర్కొన్నాయి. సింధూ జలాల విషయంలో భారత నిర్ణయం పాకిస్థాన్ (ఖజీతిబ బిజీని) చర్యలపైనే ఆధారపడి ఉంటుందన్నాయి. ఆ ఒప్పందం నిలిపివేసినప్పటి నుంచి ఉక్కిరిబిక్కిరి అవుతోన్న పాక్.. సింధూ జలాల్లో తమ వాటా తీసుకుంటే తీవ్రపరిణామాలు తప్పవని ప్రేలాపనలు చేస్తోంది. ఒప్పందం నిలిపివేత వల్ల ఆ దేశంలో నీటికొరత ఏర్పడుతోందని చేస్తోన్న ప్రకటనలను భారత్ ఖండిస్తోంది. నీటిని నిల్వ చేసే సామర్థ్యాలు లేకనే భారతదేశాన్ని నిందిస్తూ.. పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. భారత్ పదేపదే ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ.. ఉగ్రవాదాన్ని అరికట్టడానికి దాయాది అర్థవంతమై న చర్యలు తీసుకున్న దాఖలాలు ఏవీ లేవన్నాయి. అదీగాక ఐక్యరాజ్యసమితి నిషేధిత జాబితాలో ఉన్న వ్యక్తులు పాక్‌లో బహిరంగ కార్యక్రమాల్లో కనిపిస్తు న్నారని ఎండగట్టాయి. పశ్చిమ నదులైన జీలం, చినాబ్‌లపై జమ్మూకశ్మీర్‌లో నిర్మితమవుతున్న జల విద్యుత్ ంద్రాలపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఆ ప్రాజెక్టులను ఆలస్యం చేసేం దుకు ఒప్పందంలోని వివాదాల పరిష్కారాల కు సంబంధించిన నిబంధనలను పాక్ దుర్విని యోగం చేస్తోందని ప్రభుత్వ వర్గాలు ఆరోపించా యి. సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్ పాకిస్థాన్‌ల మధ్య 1960లో ఒప్పందం కుదిరింది.

# అసోంను ముంచెత్తిన వరదలు

- భారీ వర్షాలకు జనజీవనం అతలాకుతలం
- పదిమంది మృతి.. లక్షలాది మంది నిరాశ్రయులు





**గౌహతి :** అస్సాంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. భారీ వానల కారణంగా ఇప్పటివరకు 10 మంది మృతిచెందగా, లక్షల మంది నిరాశ్రయులయ్యారు. వర్షాలకు అస్సాం రాష్ట్రవ్యాప్తంగా 16 జిల్లాల్లో 794 గ్రామాలు ప్రభావితమయ్యాయి. శివసాగర్, చరైడియో, జోర్హాట్, దిబ్రూఘర్, సోనిత్‌పూర్, బిస్వనాథ్, గోలాఘాట్, ధేమాజీ, తిన్‌సుకియా, నాగావ్, కర్బీ అంగ్లాంగ్, కాచర్, ఉదల్‌గురి, చిరాంగ్, కవ్‌రూప్, కవ్‌రూప్ (మెట్రో) జిల్లాలు ఎక్కువగా దెబ్బతిన్నాయి. ఆయా జిల్లాల్లో మొత్తం 3.62 లక్షల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సహాయక బృందాలు రంగంలోకి దిగి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. అధికారులు 101 సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. మరోవైపు భారీ వర్షాలతో నదులకు వరదనీరు పోటెత్తుతోంది. నేమతిఘాట్ వద్ద బ్రహ్మపుత్ర, చెనిమారి (ఖోవాంగ్) వద్ద బుర్హిదిహింగ్, నాంగ్లాము రాఘాట్ వద్ద దిసాంగ్, నుమాలిగఢ్ వద్ద ధన్‌సిరి (దక్షిణ), శివసాగర్ వద్ద దిఖౌ నదులు ప్రమాద స్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాలకు వరదనీరు జనావాసాల్లోకి వచ్చింది. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే అనేక రోడ్లు దెబ్బతిన్నాయి. వర్షాలకు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. దాదాపు 19,100 హెక్టార్లలో పంటలు నీట మునిగాయి. మరోవైపు, అస్సాంలోని కొన్ని ప్రాంతాల్లో మరింత వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ మేరకు చెరువులు, నదుల నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నా రు. అలాగే ప్రమాదకర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారుల సూచనలను పాటిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచిస్తున్నారు.

## జమ్మూ కాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

కొండ చరియలు విరిగి పడి పలువురు గల్లంతు

వరదలతో ఇప్పటి పలువురు మృతి

**శ్రీనగర్ :** జమ్మూకశ్మీర్‌లో మేఘ విస్ఫోటం కారణంగా సంభవించిన ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టించాయి. భారీ వర్షాలతో కొండచరియలు విరిగిపడటం, వరదల కారణంగా సరిహద్దు జిల్లాలైన పూంఛ్, రాజౌరీల్లో ఇప్పటి 12 మంది మృతి చెందగా.. పలువురు గల్లంతయ్యారు. రోడ్లు, ఇళ్లుసహా పలు ప్రభుత్వ, ప్రైవేటు మౌలిక సదుపాయాలు చాలావరకు దెబ్బతిన్నాయి. దీంతో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోమవారం ఢిల్లీలో రాష్ట్ర హోదా కోసం తలపెట్టిన ఆందోళనను విరమించుకుని జమ్మూకు హుటాహుటిన బయల్దేరి వెళ్లారు. పూంఛ్ జిల్లాలోని సురన్‌కోట్ తెహసీల్ ప్రాంతంలో ఎక్కువ విధ్వంసం జరిగింది. ఇక్కడే అధికంగా 10 మరణాలు సంభవించాయి. 9 మృతదేహాలు లభ్యమైనప్పటికీ.. కనీసం 16 మృతి చెంది ఉండే అవకాశం ఉందని పూంఛ్ డిప్యూటీ కమిషనర్ అశోక్ కుమార్ శర్మ తెలిపారు.జమ్మూ కశ్మీర్‌లోని రియాస్ జిల్లాలో వర్షాలవల్ల మాతా వైష్ణోదేవి యాత్రను తాత్కాలికంగా నిలిపేశారు. సురన్‌కోట్ తెహసీల్ ప్రాంతంలో సంభవించిన మేఘ విస్ఫోటం మహమ్మద్ లతీఫ్ అనే ఒక వ్యక్తి జీవితంలో ఊహించనంత విషాదాన్ని నింపింది. భారీ వర్షం కారణంగా ఆయన తన వాహనాన్ని సురక్షిత ప్రాంతంలో పార్క్ చేయడానికి బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి.. ఆయనకు చెందిన మూడంతస్తుల భవనం మట్టి, బురదలో రుకుపోయింది. దీంతో అందులోని 8 మంది కుటుంబసభ్యులు మరణించారు. లతీఫ్‌తో పాటు అతని పెద్ద కుమారుడు మాత్రమే బతికి బట్టకట్టారు. ప్రమాదం సమయంలో లతీఫ్ కుమారుడు జమ్మూలో ఉన్నారు.

## సిక్కింలో ఘోర విషాదం

నిర్మాణంలో ఉన్న సొరంగంపై విరిగిపడ్డ కొండచరియలు

పదిమంది కార్మికుల దుర్మరణం

**గ్యాంగ్‌టక్ :** సిక్కింలో ఘర విషాదం చోటుచేసుకుంది. దక్షిణ సిక్కింలోని సమర్‌దుంగ్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న సొరంగం వద్ద కొండచరియలు విరిగిపడటంతో ఘర ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఇప్పటివరకు పదిమంది మృతిచెందారు. వారి మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. మరో 20 మందికిపైగా కార్మికులు శిథిలాల కింద చిక్కుకుని ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను నావ్‌చి జిల్లా కలెక్టర్ అనుప తమ్లింగ్ వెల్లడించారు. సోమవారం తీస్తా స్టేజ్–జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన సొరంగంలో ఈ ప్రమాదం జరిగింది. పటేల్ ఇంజినీరింగ్ సంస్థ నిర్మాణ పనులు నిర్వహిస్తుండగా, సొరంగం లోపల అకస్మాత్తుగా కొండచరియలు విరిగిపడి మార్గం పూర్తిగా మూసుకుపోయింది. అదే సమయంలో మీథేన్ గ్యాస్ లీక్ కావడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. ఘటన అనంతరం జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం, సిక్కిం పోలీసులు, అగ్నిమాపక, అత్యవసర సేవల బృందాలు సహాయక చర్యలు ప్రారంభించాయి. అయితే సొరంగంలో మీథేన్ గ్యాస్ స్థాయిలు అధికంగా ఉండటంతో రక్షణ సిబ్బంది లోపలికి వెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదనంగా ఎన్‌హెచ్‌పీసీకి చెందిన ఆరుగురు సిబ్బంది డా లోపలే ఉన్నట్లు సమాచారం. సొరంగంలోకి ప్రవేశించిన తొలి సహాయక బృంద సభ్యులు మీథేన్ ప్రభావంతో శ్వాస తీసుకోవడంలో పలు సమస్యలను ఎదుర్కొన్నారు. వారిని వెంటనే బయటకు తీసుకువచ్చి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# రష్యా దౌత్యవేత్తకు భారత సమన్లు

- భారత నావికుల మృతిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విదేశాంగ శాఖ
- వాణిజ్య నౌకలపై దాడులు అంగీకారయోగ్యం కాదని స్పష్టం
- భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచన

**ఢిల్లీ:** ఉక్రెయిన్‌లోని ఒడెస్సా ఓడరేవు నుంచి బయల్దేరిన వాణిజ్య నౌకపై రష్యా దాడిలో నలుగురు భారత నావికులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటన నేపథ్యంలో రష్యా దౌత్యవేత్త వ్లాదిమిర్ లడనోవ్‌ను భారత విదేశాంగ శాఖ సమన్లు జారీ చేసి వివరణ కోరింది. అమాయకుల ప్రాణాలు బలిగొనేలా వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రష్యాకు స్పష్టం చేసింది. వాణిజ్య నౌకలపై దాడులు అంతర్జాతీయ సముద్ర వాణిజ్య స్వేచ్ఛకు, భద్రతకు, స్థిరత్వానికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయని విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఉక్రెయిన్‌లోని భారత రాయబార కార్యాలయం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూ, బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు చర్యలు చేపడుతోందని వెల్లడించింది. ఇటీవల ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆంద్రీ సైబిహా వెల్లడించిన వివరాల ప్రకారం, ఒడెస్సా ఓడరేవు నుంచి బయల్దేరిన ఎంవీ గోల్డెన్ లియో వాణిజ్య నౌకపై రష్యా క్షిపణి దాడి జరగగా, అందులో ప్రయాణిస్తున్న సిరియా, భారతదేశానికి చెందిన సిబ్బంది తీవ్రంగా ప్రభావితమయ్యారు. ఈ దాడిలో నలుగురు భారతీయ నావికులు మృతి చెందినట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ధ్రువీకరించింది. మరో భారతీయ నావికుడు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నట్లు తెలిపింది. ఘటనపై భారత్ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూనే, సముద్ర వాణిజ్య మార్గాల భద్రతకు భంగం కలిగించే చర్యలు వెంటనే నిలిపివేయాలని రష్యాను కోరింది.

# కాక్రోచ్ పార్టీ ఆందోళనపై కేంద్రం అప్రమత్తం

- విద్యార్థులతో చర్చించేందుకు సిద్ధమని సంతాలు
- లాఠీఛార్జ్‌లో గాయపడ్డ విద్యార్థులను పరామర్శించిన జేపీ నడ్డా



**న్యూఢిల్లీ :** నీట్ ప్రశ్నపత్రం లీక్, విద్యా వ్యవస్థలో లోపాల నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ సోమవారం చేపట్టిన 'చలో పార్లమెంట్' యాత్ర ఉద్రిక్తంగా మారిన నేపథ్యంలో సీజేపీ ఆందోళనకు శాంతియుత పరిష్కారం చూపే దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో విద్యార్థి ప్రతినిధులతో చర్చలకు సిద్ధమని కేంద్రం ప్రకటించినట్లు సమాచారం. ఈ సమస్యలకు చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని ంద్రం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అందుకోసం ఆ దిశగా చర్యలు చేపట్టింది. విద్య మంత్రిత్వ శాఖ లేదా ఉన్నతాధికారుల స్థాయిలో విద్యార్థులతో సమావేశం నిర్వహించే ఆస్కారం ఉందని తెలుస్తోంది. దీంతో నీట్ నిర్వహించే పరీక్షా వ్యవస్థలో పారదర్శకతతో పాటు సంస్కరణల దిశగా ముందడుగు పడనుంది. సోమవారం చలో పార్లమెంట్ యాత్రలో విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని మంగళవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డా పరామర్శించారు. అనంతరం విద్యార్థులతో ంద్రం చర్చలకు సుముఖంగా ఉందనే ప్రచారం ప్రారంభమైంది. నీట్ ప్రశ్నపత్రం లీక్, పోటీ పరీక్షల్లో అవకతవకలతో పాటు పేపర్ లీజీ వ్యవహారంపై విద్యార్థి లోకం భగ్గుమంది. దీంతో జాతీయ స్థాయిలో విద్యార్థుల నిరసనలు, నిరాహార దీక్షలు ఉధృతమయ్యాయి. దాంతో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి 'చర్చల కోసం తలుపులు తెరిచే ఉన్నాయని' ంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మరో వైపు ఈ అంశంపై ప్రధాని మోదీకి విద్యావేత్తలతో పాటు సామాజిక కార్యకర్త సోనవ్ వాంగ్‌చుక్ లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఒంకోవైపు నీట్ లీజీ వ్యవహారంపై ప్రధాని మోదీ తొలిసారి స్పందించారు. మంగళవారం న్యూఢిల్లీలో మంగళ్ మిలన్ పేరిట ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీక్ ఘర పాపమని అన్నారు. ఇలాంటివి పునరావృతం కాదని స్పష్టం చేశారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ఈ పేపర్ లీకులను నివారించడం జాతీయ బాధ్యత అని ప్రధాని మోదీ తెలిపారు. ంద్ర మంత్రి జేపీ నడ్డాతో సీజేపీ ప్రతినిధులు సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తమ 3 ప్రధాన డిమాండ్లతో డిన లేఖను ంద్రమంత్రికి వారు అందజేసిన విషయం విదితమే. ఈ విషయాన్ని ంద్ర మంత్రి జేపీ నడ్డా తన ఎక్స్ వేదికగా వివరించిన సంగతి తెలిసిందే.

# కిసాన్ ఘాట్ వద్ద నిరసనకు వేలాదిగా రైతుల రాక

- పోలీసుల కట్టుదిట్టమైన భద్రతా చర్యలు
- హర్యానా – పంజాబ్ శంభు సరిహద్దు వద్ద ఉద్రిక్తత



**న్యూఢిల్లీ :** హర్యానా–పంజాబ్ సరిహద్దులోని శంభు బార్డర్ వద్ద హైటెన్షన్ నెలకొంది. మహాపంచాయత్‌లో పాల్గొనేందుకు పంజాబ్, హర్యానా నుంచి ఢిల్లీ వైపుగా వేలాది మంది రైతులు బయలుదేరారు. ఢిల్లీలోని కిసాన్ ఘాట్ వద్ద నిరసన తెలిపేందుకు అన్నదాతలు వస్తుండటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతిపాదిత భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంలో భాగంగా తక్కువ ధరకు, సబ్సిడీతో డిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు భారత మార్కెట్లను తెరవడాన్ని వ్యతిరేకిస్తూ రైతులు నిరసనకు దిగుతున్నారు. అయితే, వారిని అడ్డుకునేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఢిల్లీలోని కిసాన్ ఘాట్ వద్ద మహాపంచాయత్‌కు 'దేశ్ బచావో మోర్చా' పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా సుమారు 550 రైతు సంఘాలు, సామాజిక సంస్థలు ఇందులో పాల్గొననున్నాయి. అయితే, నేడు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ ఢిల్లీకి బయలుదేరుతున్నట్లు ప్రకటించింది. దీంతో శంభు సరిహద్దును పోలీసులు మూసివేశారు. రైతులను అడ్డుకునేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ అన్నదాతలను నిలువరించేందుకు చర్యలు చేపట్టారు. బారిడ్లు, ఇనుప కంచెలను ఏర్పాటు చేశారు. సందర్భంగా కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ పంజాబ్ నాయకుడు జర్మన్‌జిత్ సింగ్ బండాలా మాట్లాడారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం భారతీయ రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, విస్తృత ప్రజానీకంపై ప్రతిల ప్రభావం చూపుతుందని అన్నారు. భారతదేశంలోని చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలను విస్మరిస్తూ అమెరికన్ కంపెనీలు, రైతులకు ప్రయోజనం చేర్చడమే ఈ ఒప్పందం లక్ష్యమని బండాలా ఆరోపించారు. నేడు పంజాబ్ రైతులతో పాటు హర్యానా, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ సహా పలు రాష్ట్రాల నుంచి నిరసనలో పాల్గొనేందుకు అన్నదాతలు వస్తున్నారని తెలిపారు. ఒకవేళ తాము ఢిల్లీకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటే అక్కడే శాంతియుత సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ నిరసన ఆరంభం మాత్రమేనని, ఒప్పందాన్ని కేంద్రం రద్దు చేయకపోయినా, తమ డిమాండ్లను పరిష్కరించకపోయినా ఆందోళనను తీవ్రతరం చేస్తామని బండాలా హెచ్చరించారు.

# పశ్చిమాసియా యుద్ధంతో అమెరికా అడ్వైజరీ జారీ

- ప్రపంచంలోని అమెరికాను పౌరులకు హెచ్చరికలు
- అప్రమత్తంగా ఉండాలి

**వాషింగ్టన్ :** పశ్చిమాసియాలో రోజురోజు ఉద్రిక్త పరిస్థితులు తీవ్రమవుతున్న నేపథ్యంలో అమెరికా విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ పౌరులకు 'వరల్డ్‌వైడ్ కాషన్' పేరుతో భద్రతా హెచ్చరిక జారీ చేసింది. అమెరికన్లు విదేశాల్లో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించింది. పశ్చిమాసియలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అమెరికా ప్రయోజనాలు, పౌరులను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేసినట్లు స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. ముఖ్యంగా అమెరికా రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలను కచ్చితంగా పాటించాలని పౌరులకు సూచించింది. వసరం లేని ప్రయాణాలను నివారించాలని, జనసమ్మర్ధ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, స్థానిక వార్తలు, భద్రతా హెచ్చరికలను నిరంతరం గమనించాలని, సవూపంలోని అమెరికా రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్ సూచనలను అనుసరించాలని, అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించింది. గత కొద్ది రోజులుగా ఇరాన్‌పై అమెరికా వరుస దాడులు చేస్తోంది (ఎసజీని జా ఇనీన్గా÷తిఇబి). ఇరాన్‌లోని పలు ంద్రాలపై వైమానిక దాడులు చేస్తోంది. అందుకు ప్రతిగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో పలు దేశాల్లో ఉన్న అమెరికా పౌరులు అప్రమత్తంగా ఉండాలని స్టేట్ డిపార్ట్‌మెంట్ హెచ్చరిక జారీ చేసింది.

# పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేతలకు సమాధానం ఇవ్వరా?

- రైతుల ఆందోళనను మోదీ ఎందుకు అడ్డుకుంటున్నారు?
- కేంద్ర ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ఎంపీ చామల



**న్యూఢిల్లీ :** పార్లమెంటులో ప్రతిపక్ష నేతలు అడిగిన అంశాలకు కేంద్రం ఎందుకు సమాధానం చెప్పట్లేదని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం రావ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీజేపీ పార్టీ మద్దతుదారు, కార్యకర్తలను కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎంపీలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడారు. ర్యాలీ సందర్భంగా సీజేపీ కార్యకర్తలపై ఢిల్లీ పోలీసులు లాఠీఛార్జ్ చేశారని అన్నారు. ఈ ఘటనలో పలువురు సీజేపీ కార్యకర్తలకు గాయాల య్యాయని వెల్లడించారు. ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో సీజేపీ కార్యకర్తలను రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో కలిసి పరామర్శించినట్లు ఎంపీ చామల చెప్పుకొచ్చారు. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన ఘటనకు బాధ్యత వహిస్తూ ంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నిం చారు. ధర్మేంద్ర ప్రధాన్‌తో ఎందుకు రాజీనామా చేయించట్లేదని ఎంపీ చామల నిలదీశారు. ప్రధాని మోదీని మూడోసారి ప్రజలు ఎన్నుకున్నారని తెలిపారు. ప్రజా సమస్యలను మోదీ పరిష్కరించే దిశగా ఎందుకు ముందుకు పోవట్లేదని నిలదీశారు. రైతులు హరియాణాలో ఆందోళన చేస్తున్నారని, వారిని ఎందుకు అడ్డుకుంటున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

# మైనర్ కూతురిని రూ.23 వేలకు అమ్మి పెళ్లి చేసిన తల్లి

ఎనిమిది మంది అరెస్ట్

బాల్య వివాహాల నిరోధక చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు

ప్రజానావ, ముంబై: నాగ్‌పూర్ జిల్లా కేల్వాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 16 ఏళ్ల మైనర్ బాలికను రూ.23,000కు అమ్మి బలవంతంగా వివాహం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితురాలు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆమె తల్లి, ఆమె ప్రియుడు సహా మొత్తం 8 మందిని పోలీసులు అరెస్టు చేశారు. బాల్య వివాహాల నిరోధక చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# హాకీ ప్రపంచకప్‌కు భారత జట్టు ఖరారు



- హర్మన్‌ప్రీత్ సింగ్ కెప్టెన్‌గా 20 మంది సభ్యుల బృందం
- ఇంగ్లండ్, పాకిస్థాన్, వేల్స్‌తో కలిసి పూల్ డీలో భారత్
- ఆగస్టు 15న వేల్స్‌తో తొలి మ్యాచ్

**న్యూఢిల్లీ:** వచ్చే నెల జరగనున్న ఎఫ్ఐహెచ్ పురుషుల హాకీ ప్రపంచకప్‌కు భారత హాకీ సమాఖ్య మంగళవారం 20 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. జట్టుకు స్టార్ డ్రాగ్ ఫ్లికర్, డిఫెండర్ హర్మన్‌ప్రీత్ సింగ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ప్రో లీగ్‌లో ఆడిన 24 మంది జట్టులో నుంచి టోర్నీ నిబంధనల ప్రకారం అమన్‌దీప్ లాక్రా, రాజ్‌కుమార్ పాల్, రబిచంద్ర సింగ్ మొయిరాంగ్‌థెమ్, సెల్వం కార్తీకి తుది జట్టులో చోటు దక్కలేదు. భారత జట్టులో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన మిడ్‌ఫీల్డర్ మన్‌ప్రీత్ సింగ్ అనుభవం, యువ ఆటగాళ్ల ఉత్సాహం సమతూకంగా ఉండేలా జట్టును ఎంపిక చేసినట్లు ప్రధాన కోచ్ క్రెయిగ్ ఫుల్టన్ తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఆటగాళ్లను ఎంపిక చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రపంచకప్‌లో భారత్ డీ పూల్‌లో ఇంగ్లండ్, పాకిస్థాన్, వేల్స్‌తో కలిసి పోటీ పడనుంది. నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టెల్‌వీన్‌లో జరిగే లీగ్ మ్యాచ్‌ల్లో భారత్ ఆగస్టు 15న వేల్స్‌తో, ఆగస్టు 17న ఇంగ్లండ్‌తో, ఆగస్టు 19న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది.

### 50 ఏళ్ల నిరీక్షణకు ముగింపు?

1975లో కౌలాలంపూర్‌లో ప్రపంచకప్ గెలిచిన తర్వాత భారత్ మరోసారి టైటిల్‌ను అందుకోలేకపోయింది. 2023 ప్రపంచకప్‌లో తొమ్మిదో స్థానంతో నిరాశపరిచిన భారత జట్టు ఈసారి మెరుగైన ప్రదర్శనతో చరిత్ర సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 1975 ప్రపంచకప్ విజయానికి 50 ఏళ్లు పూర్తవుతున్న ఈ సమయంలో భారత హాకీ చరిత్రలో కొత్త అధ్యాయం రాసే అవకాశం మా జట్టుకు ఉంది అని కోచ్ ఫుల్టన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

**భారత జట్టు:**
**గోల్‌కీపర్లు:** మోహిత్ హెచ్‌ఎస్, సూరజ్ కర్కెరా.
**డిఫెండర్లు:** హర్మన్‌ప్రీత్ సింగ్ (కెప్టెన్), జర్మన్‌ప్రీత్ సింగ్, అమిత్ రోహిదాస్, జుగ్‌రాజ్ సింగ్, సంజయ్, సుమిత్, యశ్‌దీప్ సివాచ్.
**మిడ్‌ఫీల్డర్లు:** మన్‌ప్రీత్ సింగ్, హార్దిక్ సింగ్, వివేక్ సాగర్ ప్రసాద్, నీలకంఠ శర్మ, రాజిందర్ సింగ్, ఆదిత్య అర్జున్ లాలాగే.
**ఫార్వర్డ్స్:** మందీప్ సింగ్, దిల్‌ప్రీత్ సింగ్, అభిషేక్, సుఖ్‌జీత్ సింగ్, శిలానంద్ లాక్రా.

# గుకేశ్‌కు వరుసగా రెండో ఓటమి

- చెన్నై గ్రాండ్ మాస్టర్స్‌లో ప్రపంచ ఛాంపియన్‌కు ప్రణేశ్ షాక్
- అర్జున్ ఎరిగైసీపై నిహాల్ సరిన్ సంచలన విజయం
- నాలుగు పాయింట్లతో ఫిరౌజా ఏకైక అగ్రస్థానంలో

చెన్నై: చెన్నై గ్రాండ్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో ప్రపంచ ఛాంపియన్ డి. గుకేశ్‌కు వరుసగా రెండో పరాజయం ఎదురైంది. మంగళవారం జరిగిన ఆరో రౌండ్‌లో గ్రాండ్‌మాస్టర్ ఎం. ప్రణేశ్ 39 ఎత్తుల్లో గుకేశ్‌ను ఓడించి టోర్నీలో తన తొలి విజయాన్ని నమోదు చేశాడు. మ్యాచ్‌లో గుకేశ్ లెక్కల్లో చేసిన పలు తప్పిదాలను ప్రణేశ్ సమర్థంగా వినియోగించుకున్నాడు. మరో కీలక పోరులో గ్రాండ్‌మాస్టర్ నిహాల్ సరిన్ స్వదేశీ ఆటగాడు అర్జున్ ఎరిగైసీపై సంచలన విజయం సాధించాడు. డ్రాతో సరిపెట్టుకుంటే అగ్రస్థానంలో కొనసాగేవాడైన ఎరిగైసీ, నిహాల్ చేసిన అద్భుత రూక్ త్యాగం తర్వాత ఒత్తిడికి లోనై 60వ ఎత్తులో పరాజయాన్ని అంగీకరించాడు. దీంతో ఆరో రౌండ్‌లో నోడిర్‌బెక్ అబ్దుసత్తారోవ్‌తో డ్రా చేసుకున్న ఫ్రాన్స్‌కు చెందిన అలిరెజా ఫిరౌజా నాలుగు పాయింట్లతో ఏకైక అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఎరిగైసీ, అబ్దుసత్తారోవ్ చెరో 3.5 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో కొనసాగుతున్నారు.

### రూ.75 లక్షల ప్రైజ్‌మనీ

ఎంజీడీ1 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీలో ఎనిమిది మంది గ్రాండ్‌మాస్టర్లు రౌండ్-రాబిన్ విధానంలో పోటీపడుతున్నారు. మొత్తం రూ.75 లక్షల నగదు బహుమతులతో పాటు విలువైన ఫిడే సర్క్యూట్ పాయింట్లు కూడా విజేతలకు లభించనున్నాయి.

# స్వదేశానికి మెస్సీ

- ప్రపంచకప్ ఫైనల్ ఓటమి తర్వాత అర్జెంటీనాకు చేరిక
- కుటుంబంతో కలిసి రొసారియోలో విశ్రాంతి
- త్వరలో ఇంటర్ మయామీ జట్టుతో మళ్లీ చేరనున్న స్టార్ ఫుట్‌బాలర్

**రొసారియో:** ప్రపంచకప్ ఫైనల్లో స్పెయిన్ చేతిలో పరాజయం అనంతరం అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ మంగళవారం స్వదేశానికి చేరుకున్నాడు. అమెరికాలోని ఫోర్ట్ లాడర్‌డేల్ నుంచి బయలుదేరిన ఆయన ప్రైవేట్ జెట్ ఉదయం రొసారియో సమీప విమానాశ్రయంలో దిగింది. అభిమానులు భారీగా తరలివచ్చి స్వాగతం పలికినప్పటికీ, మెస్సీ బహిరంగంగా కనిపించకుండా నేరుగా కుటుంబంతో కలిసి ఫ్యూనెస్‌లోని తన నివాసానికి వెళ్లిపోయాడు. భార్య ఆంటోనెలా రొకుజ్జో, ముగ్గురు కుమారులతో కలిసి మెస్సీ స్వదేశానికి చేరుకున్నాడు. ప్రపంచకప్ టోర్నమెంట్ మొత్తం ఆయన కుటుంబ సభ్యులు వెంటనే ఉన్నారు. రొసారియోలో అనారోగ్యానికి చికిత్స పొందుతున్న తండ్రి జోర్జ్ మెస్సీ కూడా ఆయన కోసం ఎదురు చూశారు.

### అభిమానుల ప్రేమాభిమానాలు

ఉదయం 3.30 గంటల నుంచే విమానాశ్రయం వద్ద అభిమానులు జెండాలు, ప్లకార్డులతో మెస్సీ కోసం వేచి చూశారు. 'మెస్సీ... నువ్వు ఓ లెజెండ్‌వి. మా హృదయాలకు ఆనందాన్ని అందించినందుకు ధన్యవాదాలు. దేశమంతా నిన్ను ప్రేమిస్తోంది' అని రాసిన ప్లకార్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### ప్రపంచకప్‌లో మరో చిరస్మరణీయ ప్రస్థానం

న్యూజెర్సీలో జరిగిన ప్రపంచకప్ ఫైనల్లో స్పెయిన్ అదనపు సమయంలో 1-0తో అర్జెంటీనాను ఓడించింది. ఫెర్రాన్ టోరెస్ చేసిన గోల్‌తో స్పెయిన్ విజేతగా నిలిచింది. ఇది మెస్సీ కెరీర్‌లో మూడో ప్రపంచకప్ ఫైనల్ కాగా, టోర్నీలో ఎనిమిది గోల్స్‌తో గోల్డెన్ బూట్ రేసులో రెండో స్థానంలో నిలిచాడు. ఫ్రాన్స్‌కు చెందిన కిలియన్ ఎంబాప్పే 10 గోల్స్‌తో గోల్డెన్ బూట్‌ను కైవసం చేసుకోవడంతో పాటు, ప్రపంచకప్ చరిత్రలో అత్యధికంగా 22 గోల్స్ చేసిన ఆటగాడిగా నిలిచాడు. మెస్సీ ఖాతాలో 21 ప్రపంచకప్ గోల్స్ ఉన్నాయి.



### త్వరలో ఇంటర్ మయామీలోకి

కొద్ది రోజుల విశ్రాంతి అనంతరం మెస్సీ జూలై చివరి వారంలో లేదా ఆగస్టు ఆరంభంలో అమెరికా మేజర్ లీగ్ సాకర్ (ఎంఎల్ఎస్)లో కొనసాగుతున్న సీజన్ కోసం ఇంటర్ మయామీ జట్టుతో తిరిగి చేరనున్నాడు.

# బీసీసీఐ కొత్త నిబంధనలు

- బౌలర్లకు కఠిన హెచ్చరిక • ఉద్దేశపూర్వక నోబాల్ వేస్తే మ్యాచ్ మొత్తానికి సస్పెన్షన్
- దేశవాళీ సీజన్‌కు ముందు కీలకమార్పులు అమలు
- చివరి ఓవర్, డిక్లరేషన్, వికెట్‌కీపింగ్ నిబంధనల్లోనూ సవరణలు

**బెంగళూరు:** 2026-27 దేశవాళీ క్రికెట్ సీజన్‌కు ముందు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పలు కీలక నిబంధనల్లో మార్పులు చేసింది. ముఖ్యంగా ఉద్దేశపూర్వకంగా ఫ్రంట్‌ఫుట్ నోబాల్‌లు లేదా పిచ్‌పై పడకుండా బంతులు (నాన్-ల్యాండింగ్ డెలివరీలు) వేసిన బౌలర్లపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఇకపై అలాంటి బౌలర్‌ను కేవలం ఇన్నింగ్స్‌కే కాకుండా మ్యాచ్ మొత్తానికి బౌలింగ్ చేయకుండా సస్పెండ్ చేయనున్నారు. ఈ విషయంలో తుది నిర్ణయం మైదాన అంపైర్లదేనని బీసీసీఐ స్పష్టం చేసింది. మ్యాచ్ ముగింపు నిబంధనల్లోనూ కీలక మార్పు చేశారు. ఇకపై రోజు చివరి ఓవర్‌లో వికెట్ పడినా ఆ ఓవర్‌ను పూర్తిగా ముగించిన తర్వాతే ఆటను నిలిపివేయనున్నారు. దీంతో కొత్త బ్యాటర్ కూడా ఆ ఓవర్‌లోనే క్రీజులోకి రావాల్సి ఉంటుంది.



### డిక్లరేషన్‌పై కొత్త నిబంధన

మ్యాచ్ చివరి ఇన్నింగ్స్‌లో జట్లు ఇకపై డిక్లేర్ చేయడం లేదా ఇన్నింగ్స్‌ను ఫోర్‌ఫీట్ చేయడం అనుమతించరు. ఈ నిబంధనను కృత్రిమ ఫలితాలకు అడ్డుకట్ట వేయడానికే తీసుకొచ్చినట్లు బీసీసీఐ తెలిపింది. వికెట్‌కీపర్లు బంతి విడుదలయ్యే సమయంలో మాత్రమే తమ గ్లౌజులు వికెట్ల వెనుక ఉంచితే సరిపోతుంది. ఇంతకుముందు బౌలర్ రనప్ ప్రారంభించినప్పటి నుంచే గ్లౌజులు వికెట్ల వెనుక ఉండాల్సి ఉండేది. ఈ నిబంధన వల్ల గతంలో కొన్ని స్టంపింగ్‌లు రద్దు కావడం, నోబాల్‌లు నమోదవడం జరిగింది.

### వన్డేల్లో కోచ్‌కు మైదాన ప్రవేశం

దేశవాళీ వన్డే మ్యాచ్‌లలో డ్రింక్స్ విరామ సమయంలో హెడ్ కోచ్‌కు మైదానంలోకి వెళ్లేందుకు కూడా బీసీసీఐ అనుమతి ఇచ్చింది. వచ్చే నెల ప్రారంభమయ్యే దులీప్ ట్రోఫీతో ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. రాష్ట్ర సంఘాలు ఇప్పటికే అంపైర్లు, మ్యాచ్ రిఫరీలకు వీటిపై అవగాహన కల్పించే చర్యలు చేపట్టాయి.

# కామన్వెల్త్ ముగింపు వేడుకల్లో శంకర్ మహదేవన్, రష్మిక

గ్లాస్గో: కామన్వెల్త్ క్రీడల ముగింపు వేడుకల్లో భారత్ తన సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయనుంది. ఆగస్టు 2న గ్లాస్గోలో జరిగే కార్యక్రమంలో గాయకుడు శంకర్ మహదేవన్, సినీ నటి రష్మిక మందన్న భారత సాంస్కృతిక ప్రదర్శనకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ఇదే వేడుకలో 2030 కామన్వెల్త్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్‌కు కామన్వెల్త్ జెండాను అధికారికంగా అప్పగించనున్నారు. భారత్ తరఫున సుమారు 20 నిమిషాలపాటు సంగీతం, నృత్యం, సంప్రదాయ కళారూపాలతో కూడిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రదర్శించనున్నారు. 2030లో అహ్మదాబాద్‌లో జరగనున్న కామన్వెల్త్ క్రీడలకు ఇది ముందుమాటగా నిలవనుంది. ముగింపు వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. 2010లో న్యూఢిల్లీ తర్వాత కామన్వెల్త్ క్రీడలకు భారత్ ఆతిథ్యం ఇవ్వడం ఇది రెండోసారి.

## Business
## బిజినెస్

# రూపాయికి నిర్దిష్ట లక్ష్యం లేదు

- మార్కెట్ శక్తుల ఆధారంగానే మారకం విలువ • ఒడిదుడుకులు ఉంటే మాత్రమే ఆర్‌బీఐ జోక్యం
- రాజ్యసభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ:** అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పూర్తిగా మార్కెట్ ఆధారంగానే నిర్ణయించబడుతుందని, రూపాయి విలువకు ప్రభుత్వం లేదా భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) ఎలాంటి నిర్దిష్ట లక్ష్యం లేదా పరిమితి (బ్యాండ్) నిర్ణయించలేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇస్తూ ప్రభుత్వం మారకపు విలువలో చోటుచేసుకునే మార్పులు, వాటి ప్రభావాలను నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు. విదేశీ మారక మార్కెట్‌లో అసాధారణ ఒడిదుడుకులు ఏర్పడినప్పుడు మాత్రమే ఆర్‌బీఐ జోక్యం చేసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు, డాలర్-రూపాయి మారకపు విలువపై ప్రభావం చూపే అంశాలను కూడా ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందన్నారు. దేశంలో విదేశీ మారక నిల్వలు పెంచేందుకు ఆర్‌బీఐ పలు చర్యలు చేపట్టిందని సీతారామన్ తెలిపారు. 2026 ఫిబ్రవరిలో ఎక్స్టర్నల్ కమర్షియల్ బారోయింగ్స్ (ఈసీబీ) నిబంధనలను సడలించడంతో పాటు రుణ పరిమితులు, పరిపక్వత కాలానికి సంబంధించిన నిబంధనలను సవరించినట్లు చెప్పారు. జూన్ 5న ఎన్ఆర్ఐలు, ఓసీఐలు, విదేశాల్లో నివసించే భారతీయులకు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పరిమితులను పెంచడం వంటి చర్యలు కూడా విదేశీ మూలధన ప్రవాహానికి దోహదపడతాయని వివరించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, అధీకృత బ్యాంకులు విదేశీ కరెన్సీలో తీసుకునే రుణాలను ప్రోత్సహించేందుకు 1.5 శాతం రాయితీతో ఫారెక్స్ స్వాప్ సదుపాయాన్ని ప్రకటించామని తెలిపారు. ఈ సదుపాయం 2027 జనవరి 15 వరకు అమల్లో ఉంటుందని వెల్లడించారు. అలాగే ఎగుమతి ఆదాయాల రాబడి గడువును మళ్లీ తొమ్మిది నెలలకు పరిమితం చేసినట్లు పేర్కొన్నారు.

### పలు అంశాల ప్రభావం

మధ్యప్రాచ్య ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు పెరగడం, మూలధన ప్రవాహం తగ్గడం వంటి కారణాలతో రూపాయి విలువపై ఒత్తిడి ఏర్పడిందని మంత్రి వివరించారు. అయితే రూపాయి విలువ తగ్గడం వల్ల ఎగుమతులకు పోటీ సామర్థ్యం పెరిగే అవకాశం ఉందని, మరోవైపు దిగుమతుల వ్యయం పెరగవచ్చని చెప్పారు. మారకపు విలువ ఒక్కటే కాకుండా అంతర్జాతీయ డిమాండ్, సరఫరా పరిస్థితులు, భౌగోళిక రాజకీయ పరిణామాలు, దేశీయ డిమాండ్, ప్రపంచ సరఫరా గొలుసు వంటి అనేక అంశాలు దిగుమతుల వ్యయాన్ని ప్రభావితం చేస్తాయని సీతారామన్ పేర్కొన్నారు. అందువల్ల రూపాయి మారకం విలువ మార్పుల ప్రభావాన్ని ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరలు, ఎంఎస్ఎంఈ రంగం లేదా సామాన్య ప్రజలపై విడిగా అంచనా వేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.



# రెండో రోజూ మార్కెట్లకు ఎదురుదెబ్బ

- 238 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ • హెచ్‌డీఎఫ్‌సీపై అమ్మకాల ఒత్తిడి
- పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. ఎఫ్ఐఐల విక్రయాలతో బలహీనపడిన సూచీలు



**ముంబై:** దేశీయ ఈక్విటీ మార్కెట్లు వరుసగా రెండో రోజు నష్టాల్లో ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లలో కొనసాగిన అమ్మకాల ఒత్తిడి, పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ముడిచమురు ధరల పెరుగుదల, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల (ఎఫ్ఐఐలు) విక్రయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీంతో బీఎస్ఈ సెన్సెక్స్ 238.41 పాయింట్లు (0.31%) తగ్గి 77,470.11 వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 50.80 పాయింట్లు (0.21%) కోల్పోయి 24,187.70 వద్ద ముగిశాయి. త్రైమాసిక ఫలితాల ప్రభావంతో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేరు వరుసగా రెండో రోజు 2 శాతం క్షీణించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ, టీసీఎస్, ఇన్ఫోసిస్ తదితర షేర్లు కూడా నష్టాల్లో ముగియగా, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్ వంటి షేర్లు లాభపడ్డాయి. రంగాల వారీగా పీఎస్‌యూ బ్యాంక్, ఐటీ, ఎనర్జీ, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు బలహీనపడగా, రియాల్టీ, ఆటో, టెలికాం రంగాలు స్వల్ప లాభాలను నమోదు చేశాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా స్వల్పంగా పెరిగాయి. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు, బ్రెంట్ ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 90 డాలర్లకు చేరువ కావడం, ప్రపంచ వడ్డీ రేట్లపై అనిశ్చితి పెట్టుబడిదారులను అప్రమత్తం చేశాయని మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు. సోమవారం ఎఫ్ఐఐలు రూ.1,121.04 కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు వెల్లడించారు.

# విదేశీ పెట్టుబడుల నిబంధనలకు కొత్త రూపు

- సరళీకరణకు ఆర్‌బీఐ ముసాయిదా
- విదేశీ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో భారత కంపెనీల లిస్టింగ్‌కు స్పష్టత
- ఆగస్టు 31 వరకు ప్రజాభిప్రాయాల ఆహ్వానం

**ముంబై:** విదేశీ పెట్టుబడుల నిబంధనలను మరింత సరళంగా, పారదర్శకంగా మార్చే లక్ష్యంతో భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) మంగళవారం కొత్త ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. విదేశీ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో భారత కంపెనీల లిస్టింగ్, విదేశీ పెట్టుబడుల నియంత్రణ వ్యవస్థ సరళీకరణకు సంబంధించిన ప్రతిపాదనలను ఇందులో పొందుపరిచింది. ముసాయిదాపై ఆగస్టు 31 వరకు ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించనుంది. 2026-27 కేంద్ర బడ్జెట్‌లో చేసిన ప్రకటన మేరకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సిఫారసుల ఆధారంగా ఈ ముసాయిదాను రూపొందించారు. నిబంధనలను సులభతరం చేయడం, నిర్వచనాలను ఏకరీకరించడం, ఎఫ్‌డీఐ విధానానికి అనుగుణంగా వ్యాపార సౌలభ్యాన్ని పెంచడం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ముసాయిదా ప్రకారం భారత పబ్లిక్ కంపెనీలు నిర్దిష్ట షరతులతో విదేశీ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ఈక్విటీ షేర్లను జారీ చేయవచ్చు. దేశీయంగా లిస్టైన కంపెనీలు సెబీ నిబంధనలు, లిస్టింగ్ లేని సంస్థలు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. తొలి విదేశీ లిస్టింగ్‌లో షేర్ల ధరను బుక్-బిల్డింగ్ విధానంలో నిర్ణయించనున్నారు.

### ఎన్ఆర్ఐలకు ఎన్‌పీఎస్‌లో అవకాశం

ఎన్ఆర్ఐలు, ఓసీఐలు నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)లో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ముసాయిదా అవకాశం కల్పించింది. పథకంలో కూడబెట్టిన నిధులను విదేశాలకు బదిలీ చేసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది.

# ఐదేళ్లలో రూ.1.42 లక్షల కోట్ల బ్యాంకు మోసాలు

- రికవరీ అయింది రూ.6,389 కోట్లే
- 15,577 మంది విల్‌ఫుల్ డిఫాల్టర్లపై వసూళ్ల చర్యలు
- రికవరీ ఏజెంట్లపై ఫిర్యాదులు రెండింతలు



న్యూఢిల్లీ: గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో దేశంలోని వాణిజ్య బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో నమోదైన మోసాల విలువ రూ.1.42 లక్షల కోట్లకు చేరిందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభలో వెల్లడించారు. మోసపూరిత ఖాతాల నుంచి ఇప్పటివరకు రూ.6,389 కోట్లను మాత్రమే తిరిగి వసూలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల సమాచారం ప్రకారం 2026 మార్చి 31 నాటికి 15,577 మంది విల్‌ఫుల్ డిఫాల్టర్లపై రుణాల వసూళ్ల కోసం కోర్టుల్లో దావాలు దాఖలు చేశారు. 10,894 కేసుల్లో సర్ఫేసీ చట్టం కింద చర్యలు చేపట్టగా, 7,173 కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. విల్‌ఫుల్ డిఫాల్టర్ల నుంచి ప్రభుత్వ రంగ బ్యాంకులు మొత్తం రూ.52,360 కోట్లను వసూలు చేసినట్లు మంత్రి తెలిపారు. అలాగే 2025-26లో బ్యాంకుల రికవరీ ఏజెంట్లపై 18,021 ఫిర్యాదులు అందగా, గత ఏడాది నమోదైన 8,623 ఫిర్యాదులతో పోలిస్తే ఇది రెండింతలకు పైగా పెరిగింది. రుణగ్రహీతలను వేధించకుండా, రికవరీ ఏజెంట్ల నియామకంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఆర్‌బీఐ ఇప్పటికే బ్యాంకులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు పంకజ్ చౌదరి పేర్కొన్నారు.

# లాభాల్లో మహీంద్రా ఫైనాన్స్

- రూ.927 కోట్లతో 75 శాతం వృద్ధి నమోదు • ఎన్ఐఎం 7.3 శాతానికి పెరుగుదల
- ఎన్‌పీఏలు అదుపులో.. షేరుకు మార్కెట్లో మంచి స్పందన




**ముంబై:** మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ (మహీంద్రా ఫైనాన్స్) 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) మెరుగుపడటం, చెడు రుణాల కోసం కేటాయించిన ప్రొవిజన్లు తగ్గడంతో కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 75 శాతం పెరిగి రూ.927 కోట్లకు చేరుకుంది. స్టాండలోన్ ప్రాతిపదికన నికర లాభం 70 శాతం వృద్ధితో రూ.899 కోట్లుగా నమోదైంది. మెరుగైన నిధుల సమీకరణ వ్యయం (కాస్ట్ ఆఫ్ ఫండింగ్) కారణంగా నికర వడ్డీ మార్జిన్ గత ఏడాది 6.7 శాతం నుంచి 7.3 శాతానికి పెరిగిందని కంపెనీ ఎండీ, సీఈఓ రౌల్ రెబెల్లో తెలిపారు. భవిష్యత్తులో స్వల్ప ఒత్తిడి ఉండే అవకాశమున్నప్పటికీ, మధ్యకాలంలో ఎన్ఐఎంను 7 శాతం కంటే ఎక్కువగా కొనసాగించే సామర్థ్యం సంస్థకు ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రుణాల మంజూరు, ఖాతాల నిర్వహణలో అనుసరించిన మెరుగైన విధానాల వల్ల క్రెడిట్ వ్యయం అదుపులోకి వచ్చిందని కంపెనీ పేర్కొంది. చెడు రుణాల కోసం కేటాయించిన ప్రొవిజన్లు గత ఏడాది రూ.660 కోట్ల నుంచి ఈసారి రూ.570 కోట్లకు తగ్గడం లాభాల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచింది. తొలి త్రైమాసికంలో మొత్తం రుణ పంపిణీలు 22 శాతం వృద్ధి సాధించాయి. 2031 నాటికి సంస్థ ఆస్తుల పరిమాణాన్ని రూ.3 లక్షల కోట్లకు పెంచే ఐదేళ్ల ప్రణాళికకు ఇది శుభారంభమని రౌల్ రెబెల్లో తెలిపారు. గృహ రుణాలు, చిన్న వ్యాపార రుణాలు వంటి నాన్-వీల్స్ వ్యాపారం వేగంగా విస్తరిస్తూ మొత్తం రుణ పోర్ట్‌ఫోలియోలో 17 శాతం వాటాను సాధించగా, గ్రూప్ కంపెనీల ద్వారా లభిస్తున్న వ్యాపారం మొత్తం పోర్ట్‌ఫోలియోలో 44 శాతం వాటాను కలిగి ఉందన్నారు.

### ఎన్‌పీఏలు స్వల్ప పెరుగుదల..

90 రోజులకు పైగా బకాయిలుగా ఉన్న రుణాల (ఎన్‌పీఏలు) వాటా మార్చితో పోలిస్తే స్వల్పంగా 0.04 శాతం పెరిగి 3.45 శాతానికి చేరినట్లు కంపెనీ వెల్లడించింది. ప్రమాద సూచనలు కనిపించే రంగాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ రుణాల మంజూరులో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని తెలిపింది. త్రైమాసిక ఫలితాల ప్రకటన అనంతరం మహీంద్రా ఫైనాన్స్ షేరు ధర బీఎస్ఈలో 8.69 శాతం ఎగిసి రూ.350.65 వద్ద ముగిసింది. మార్కెట్ స్వల్ప నష్టాల్లో ముగిసినప్పటికీ, కంపెనీ షేర్లు మాత్రం పెట్టుబడిదారుల నుంచి మంచి స్పందన పొందాయి.



## వరుస సినిమాలతో మమతా బైజు బిజీ

'ప్రేమలు' సినిమాతో సౌత్‌లో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన అందాలభామ మమితాబైజు ఇప్పుడు అన్ని భాషల్నీ కవర్ చేస్తూ వరుసపెట్టి సినిమాలు చేస్తున్నది. అగ్రహీరో, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో కలిసి ఆమె నటించిన 'జననాయగన్' చిత్రం ఈ నెల 23న విడుదలకానున్న విషయం తెలిసిందే. ఇక సూర్యతో ఆమె నటించిన తెలుగు సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఆగస్ట్ 14న విడుదల కానున్నట్టు తెలుస్తున్నది. దర్శకుడు వెంకీ అట్లూరి ఫ్యామిలీ, లవ్ డ్రామాగా తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటి అంచనాలు భారీగా ఉన్నాయి. ఇక మలయాళంలో మమితా నటించిన 'బెత్లెహాం కుటుంబ యూనిట్' ఆగస్ట్ 21న రిలీజ్ కానుంది. ఫహాద్ ఫాజిల్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో మమత సరికొత్త పాత్రలో కనిపించనున్నది. నివిన్ పౌలీ హీరో. ఈ విధంగా విజయ్, సూర్య, నివిన్‌పౌలీ వంటి ప్రముఖ నటుల సినిమాల్లో నటిస్తూ అద్భుతమైన కెరీర్‌ని కొనసాగిస్తున్నది మమితా బైజు.

## ఎన్టీఆర్, త్రివిక్రమ్ 'గాడ్ ఆఫ్ వార్'

యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో 'గాడ్ ఆఫ్ వార్' ఒకటి. స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కించనున్న ఈ భారీ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటి భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచగా.. ఇప్పుడు హీరోయిన్‌కు సంబంధించిన వార్తలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. ఈ చిత్రంలో హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ కియా రా అద్వానీ పేరును పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడ లేదు. ఈ చిత్రం పురాణ గాథల స్ఫూర్తితో రూపొం దనున్న మైథలాజికల్ యాక్షన్ డ్రామా అని వార్తలు వస్తుండగా.. ఎన్టీఆర్ ఇందులో శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నట్లు టాక్. కథలో కీలకమైన మహిళా పాత్రకు కియారా సరిపోతారని మేకర్స్ భావిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎన్టీఆర్, కియారా అద్వానీ



ఇప్పటి 'వార్ 2' చిత్రంలో కలిసి నటించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సినిమాలో వారి మధ్య పూర్తి స్థాయి జోడీ కనిపించలేదు. కియారా నటించిన 'భరత్ అనే నేను' ఘన విజయం సాధించగా, రామ్ చరణ్‌తో చేసిన 'వినయ విధేయ రామ', 'గేమ్ ఛేంజర్' ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయాయి. దీంతో కొందరు అభిమానులు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో సెంటిమెంట్‌గా చర్చిస్తున్నారు. నటుడు సిద్దార్థ్ మల్హోత్రాను వివాహం చేసుకున్న తర్వాత డా వరుస ప్రాజెక్టులతో బిజీగా కొనసాగుతున్నారు. మరోవైపు ఎన్టీఆర్ ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'డ్రాగన్' షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ సినిమా పూర్తయిన తర్వాతే త్రివిక్రమ్ దర్శకత్వంలోని 'గాడ్ ఆఫ్ వార్' సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని సమాచారం.

## పీవీ సింధుకు రాజమౌళి శుభాకాంక్షలు

జపాన్ ఓపెన్ టైటిల్ విజేతగా నిలిచి భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగు తేజంపై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో అగ్ర దర్శకుడు రాజమౌళి పోస్ట్‌కు సింధు ఇచ్చిన రిప్లై అందరినీ ఆకర్షిస్తూనే నెట్టింట ఆసక్తికర చర్చకు దారి తీసింది. సింధును అభినందిస్తూ రాజమౌళి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. జపాన్ ఓపెన్ గెలిచిన తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించావు. మంచి కమ్ బ్యాక్ ఇచ్చావు. కంగ్రాట్స్ సింధు. నిన్ను చూసి దేశం గర్విస్తోందని శుభాకాంక్షలు తెలిపారు. దీనికి స్పందించిన ఆమె.. ధన్యవాదాలు రాజమౌళి సర్. మీ వారణాసి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. ఒకవేళ మీరు తెరకెక్కించే ఏ సినిమాలో అయినా బ్యాడ్మింటన్ ప్లేయర్ పాత్ర ఉంటే.. మీ పరిచయ నటిగా మారడానికి నేను ఎంతో సంతోషిస్తాను' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పంచుకున్నారు. ప్రస్తుతం సింధు రిప్లై నెట్టింట వైరల్ అవుతుండగా.. త్వరలోనే సినిమాల్లోకి రానుందా అనే చర్చ మొదలైంది. రాజమౌళికి క్రీడాకారుల నుంచి ఈ తరహా రిక్వెస్ట్‌లు రావడం ఇదేం తొలిసారి కాదు. గతంలో ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ డా జక్కన్నకు ఇలాంటి రిప్లై ఇచ్చారు. తెలుగు సినిమా పాటలకు తనదైన స్టైల్‌లో డ్యాన్స్ వేస్తూ పోస్ట్‌లు పెట్టే వార్నర్‌కు.. మన దర్శకధీరుడు 'బాహుబలి' కిరీటాన్ని కూడా పంపారు. ఇక 'వారణాసి' విషయానికొస్తే.. దీని షూటింగ్ ప్రస్తుతం చివరి దశలో ఉంది. అక్టోబర్ నాటికి పూర్తి చేసి వచ్చే ఏడాది ఏప్రిల్‌లో రిలీజ్ చేయనున్నారు

## నా మాటలు తప్పగా అర్థం చేసుకుంటున్నారు



తన చిత్రం 'కే ర్యాంప్', హాలీవుడ్ మూవీ 'అబ్సెషన్' కథలు ఒలా ఉంటాయని కామెంట్ చేసి నెటిజన్ల ట్రోలింగ్‌కు గురయ్యారు హీరో కిరణ్ అబ్బవరం. అయితే, తన మాటలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని, ఆ హాలీవుడ్ చిత్రాన్ని కించపరిచే ఉద్దేశం తనకు లేదంటూ తాజాగా ఆయన వివరణ ఇచ్చారు. తన తదుపరి చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ' ప్రమోషన్లలో భాగంగా ఈ వివాదంపై ఆయన స్పందించారు. నా మాటలను ఎందుకు నెగెటివ్‌గా తీసుకుంటున్నారో అర్థం కావడంలేదు. ఈ మధ్య నా స్నేహితులు ఫోన్ చేసి 'అబ్సెషన్' సినిమా చూశావా? అని అడిగారు. షూటింగ్‌లో బిజీగా ఉండి చూడలేదని చెప్పా. ఆ సినిమాలో కూడా 'కే ర్యాంప్' తరహాలోనే ఒక అమ్మాయి.. అబ్బాయి వెంటపడుతుందని చెప్పారు. దానికి నేను 'అయితే మన సినిమా, వాళ్లలా రూ.1500 కోట్లు సాధించలేకపోయింది' అని నవ్వుతూ బదులిచ్చా. అంతేగాని నేను ఆ రెండింటినీ పోల్చలేదు. ఈ వ్యాఖ్యలను కొందరు నెటిజన్లు తీవ్రంగా పరిగణించి, నన్ను ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. నా సినిమా కంటే డా ఇతర చిత్రాలను నేను ఎక్కువగా గౌరవిస్తాను. 'అబ్సెషన్'.. 'కే ర్యాంప్' కంటే చాలా పెద్ద హిట్ సినిమా. ప్రపంచవ్యాప్తంగా దానికి మంచి గుర్తింపు ఉంది. ఆ చిత్రాన్ని నేను ఏమాత్రం కించపరచలేదు. నేను అన్న మాటలను పూర్తిగా చూస్తే అసలు విషయం అర్థమవుతుంది అని కిరణ్ స్పష్టం చేశారు. ఇక, కర్రీ బార్కర్ దర్శకత్వంలో వచ్చిన 'అబ్సెషన్' ప్రపంచవ్యాప్తంగా ఘన విజయం సాధించింది. కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా జంటగా, జైన్స్ నాని దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'కే ర్యాంప్' సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 27.50 కోట్లు రాబట్టింది. ప్రస్తుతం కిరణ్ అబ్బవరం రవి నంబూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'చెన్నై లవ్ స్టోరీ'లో నటిస్తున్నారు. గౌరీ ప్రియ హీరోయిన్‌గా మెరవనున్నారు. ఈ మూవీ జులై 24న థియేటర్లలో విడుదల కానుంది.



## షూటింగ్‌లో గాయపడ్డ బాలయ్య

నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం గోపిచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చేస్తుండగా, ఈ చిత్ర షూటింగ్ తాజాగా కాకినాడ పోర్ట్ ప్రాంగణంలో జరుగుతుంది. అయితే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం కాకినాడ పోర్ట్ పరిసరాలలో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తుండగా, ఆయన అనుకోకుండా కాలు జారి కిందపడిపోయారు. దాంతో ఆయన మోకాలిక స్వల్ప గాయం అయింది. వెంటనే చిత్ర బృందం షూటింగ్ ఆపేసి బాలయ్యని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించిన వైద్య బృందం ఇతర పరీక్షలు డా నిర్వహించారు. స్వల్ప గాయమే అయిందని, కంగారు పడాల్సిన పనిలేదని వైద్యులు స్పష్టం చేశారు. అయితే కొన్ని రోజుల పాటు బాలయ్య విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్టు సమాచారం. ఇక సినిమాల విషయానికి వస్తే.. గోపిచంద్ మలినేనితో పాటు కొరటాల దర్శకత్వంలోను బాలయ్య ఓ చిత్రం చేస్తున్నాడు. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని యువసుధ ఆర్ట్స్, ఎస్ఎల్‌వీ సినిమాస్ సంస్థలు భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలకృష్ణ ఈ సినిమాలో గత చిత్రాలకు భిన్నమైన లుక్‌లో కనిపించనున్నారని, మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో డిన మాస్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కుతుందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వచ్చే ఏడాది సమ్మర్‌లో సినిమాను విడుదల చేయాలనే లక్ష్యంతో మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## రామ్‌చరణ్ సరసన రష్మిక



క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్‌లో మరో భారీ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' ఇండస్ట్రీ హిట్‌గా నిలవడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం సినిమా స్క్రిప్ట్ పూర్తిగా సిద్ధమైనట్లు తెలుస్తుండగా, ఇప్పుడు హీరోయిన్ ఎంపిక టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే సుకుమార్ కెరీర్‌ను పరిశీలిస్తే ఒక ఆసక్తికరమైన విషయం కనిపిస్తుంది. 'ఆర్య' నుంచి 'పుష్ప 2' వరకు ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమాలో కొత్త హీరోయిన్ అవకాశం ఇచ్చారు. ఒకసారి నటించిన కథానాయికను వెంటనే మరో సినిమాలో రిపీట్ చేయలేదు. ఇదే ఆయనకు సెంటిమెంట్‌గా మారింది. అయితే ఈసారి రామ్ చరణ్ సినిమా కోసం ఆ సెంటిమెంట్‌ను పక్కన పెట్టే ఆలోచనలో ఉన్నారని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం పలువురు నటీమణుల పేర్లు పరిశీలించినప్పటికీ, రష్మిక మందన్న పేరు ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. దర్శకుడు సుకుమార్‌తో 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాల్లో రష్మిక సక్సెస్‌ఫుల్‌గా పనిచేయడంతో, మరోసారి ఆమెనే ఎంపిక చేయాలనే అభిప్రాయం టీమ్‌లో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. రామ్ చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకు ఏ సినిమాలోనూ కలిసి నటించలేదు. ఈ ఫ్రెష్ పెయిర్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్రబృందం భావిస్తోందట. అంతేకాకుండా ప్రస్తుతం రష్మిక పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలతో దూసుకుపోతుండటం డా నిర్మాతలకు అదనపు బలంగా మారింది. ఆమె క్రేజ్ సినిమాకు అన్ని భాషల్లో మంచి బిజినెస్‌కు దోహదపడుతుందనే అంచనాలు ఉన్నాయి. ఒకవేళ రష్మికనే హీరోయిన్‌గా ఖరారు చేస్తే, సుకుమార్ తన కెరీర్‌లో తొలిసారి ఒ హీరోయిన్‌ను వరుసగా రెండు చిత్రాల్లో తీసుకున్న దర్శకుడిగా నిలుస్తారు. అయితే ప్రస్తుతం ఇవన్నీ ప్రచారంలో ఉన్న వార్తలే. చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే హీరోయిన్ ఎంపికపై పూర్తి స్పష్టత రానుంది.

## పంద్రాగస్ట్ పోటీలో సూర్య, నయనతార

తమిళ సినీ పరిశ్రమలో బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోరు జరగనుంది. గతంలో 'గజిని', 'ఆధవన్', 'మాస్సు ఎంగిర మసిలామణి' వంటి చిత్రాల్లో కలిసి నటించిన స్టార్ హీరో సూర్య, లేడీ సూపర్ స్టార్ నయనతార ఇప్పుడు ఒకరికి ఒకరు బాక్సాఫీస్ ప్రత్యర్థులుగా మారబోతున్నారు.సూర్య హీరోగా తెరకెక్కుతున్న 'విశ్వనాథ్ / సన్స్' మరియు నయనతార ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'హాయ్ ' చిత్రాలు రెండూ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్నాయి. దీంతో స్వాతంత్య దినోత్సవ సెలవులను లక్ష్యంగా చేసుకుని ఈ రెండు సినిమాలు నేరుగా పోటీ పడనున్నాయి. మొదట 'విశ్వనాథ్ / సన్స్' చిత్రాన్ని ఆగస్టు 14న విడుదల చేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. అనంతరం నయనతార నటించిన 'హాయ్' మూవీ మేకర్స్ డా అదే తేదీని రిలీజ్ డేట్‌గా ప్రకటించడంతో బాక్సాఫీస్ రేసు మరింత ఆసక్తికరంగా మారింది. 'హాయ్' చిత్రానికి లోకేష్ కనగరాజ్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన విష్ణు ఏడవన్ దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక్ కామెడీగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కవిన్ హీరోగా నటిస్తుండగా, కె. భాగ్యరాజ్, రాధికా శరత్‌కుమార్, ప్రభు, వీటీవీ గణేష్, సత్యన్, అమృత శ్రీనివాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని రౌడీ పిక్చర్స్, 7 స్క్రీన్ స్టూడియో, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మరోవైపు 'విశ్వనాథ్ / సన్స్' చిత్రంలో సూర్యకు జోడీగా మమితా బైజు నటిస్తున్నారు. కుటుంబ భావోద్వేగాలతో డిన హృద్యమైన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపొందుతోంది.

## సింహాద్రి సన్నివేశంపై రాజమౌళి ఆసక్తికర వ్యాఖ్య

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అత్యంత గుర్తింపు పొందిన భారతీయ దర్శకుల్లో ఒకరిగా నిలిచారు. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' వంటి చిత్రాలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇప్పుడు మహేష్ బాబు హీరోగా తెరకెక్కిస్తున్న భారీ ప్రాజెక్ట్ వారణాసి తో మరోసారి ప్రపంచ ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతున్నారు. విదేశాల్లో నిర్వహిస్తున్న ప్రమోషనల్ ఈవెంట్లలో రాజమౌళి చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన ఓ ఇంటరాక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న రాజమౌళి.. సినిమా నిర్మాణంలో ఎదురయ్యే సవాళ్ల గురించి మాట్లాడారు. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కించిన 'సింహాద్రి' చిత్రంలోని ఓ కీలక సన్నివేశాన్ని రాజమౌళి ప్రస్తావించారు. 'సింహాద్రి' సినిమాలో హీరో ఒక మంచి వ్యక్తిని చంపాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. సాధారణంగా హీరో చేత అలాంటి పని చేయించడం ప్రేక్షకులు ఎలా స్వీకరిస్తారనే సందేహాలు తన కుటుంబ సభ్యులు, టీమ్‌లో చాలామందికి ఉన్నాయని చెప్పారు. అయితే కథలో ఆ సంఘటన వెనుక బలమైన కారణం ఉందని, ఆ మంచి వ్యక్తిని హీరో చంపకపోతే వేలాది మంది అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయని ఆయన వివరించారు. ఆ భావోద్వేగాన్ని ప్రేక్షకులకు బలంగా చేరవేయగలిగితేనే ఆ సన్నివేశం పనిచేస్తుందని తాను నమ్మానని రాజమౌళి వెల్లడించారు. దర్శకుడిగా కొన్ని సందర్భాల్లో కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని, కథ చెప్పే విధానంపై నమ్మకం ఉంటే అలాంటి రిస్క్‌లు తీసుకోవాల్సిందేనని ఆయన పేర్కొన్నారు.



## జాతీయ అవార్డు రావడం మెగా విజయం

మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా రూపొందించిన 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రం జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపును సొంతం చేసుకుంది. గ్రామీణ నేపథ్యంతో, కొత్త నటీనటులతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రతిష్టాత్మక 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో రెండు అవార్డులు గెలుచుకుని తెలుగు సినీ పరిశ్రమకు మరోసారి గర్వకారణంగా నిలిచింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లో చిత్రబృందం ప్రత్యేక సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా మాట్లాడిన నిర్మాత నిహారిక కొణిదెల తన ఆనందాన్ని భావోద్వేగంతో పంచుకున్నారు. తమ కుటుంబానికి జాతీయ అవార్డులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ.. సరిగ్గా 36 ఏళ్ల క్రితం మా నాన్న నాగబాబు నిర్మాతగా రూపొందించిన తొలి చిత్రం 'రుద్రవీణ' మూడు జాతీయ అవార్డులు అందుకుంది. ఇప్పుడు నేను నిర్మాతగా పూర్తి బాధ్యతతో నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' డా రెండు జాతీయ అవార్డులు గెలుచుకోవడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉంది. మా కుటుంబ చరిత్ర మరోసారి పునరావృతమైనట్లుగా అనిపిస్తోంది' అని తెలిపారు. నేషనల్ అవార్డు సాధించాలనే లక్ష్యంతో ఈ సినిమాను ప్రారంభించలేదని, అయితే దర్శకుడు యదు వంశీ చెప్పిన కథ విన్న తర్వాత ఈ చిత్రాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే బలమైన కోరిక తనలో కలిగిందని నిహారిక వెల్లడించారు. ఇప్పుడు ఆ కల నిజం కావడం ఎంతో సంతృప్తినిస్తోందని చెప్పారు. ఈ అరుదైన విజయంపై మెగాస్టార్ చిరంజీవి డా ఎంతో సంతోషం వ్యక్తం చేశారని, ఆయన నుంచి వచ్చిన ప్రశంసలు తనకు మరింత ప్రేరణనిచ్చాయని నిహారిక తెలిపారు.

Published and Editor Owned by Adula Thirupathi, and Printed by vattemula Rama krishna, RK Printers Mig 11, Block No 16, Ground Floor 4, Baghlingampally, Hyderabad 500044. Telangana State. and Published from 16-11-13/A, saleemnagar colony, Malakpet, Hyderabad, Telangana State. **Editor: Adula Thirupathi.** **RNI NO : TGTEL/25/A4244** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277